# మౌలిక సదుపాయాలకు పెద్దపీట : మంత్రి టీజీ



**కర్నూలు మున్సిపల్, జూలై 18, ప్రభాతవార్త:** నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. గురువారం 23వ వార్డు శ్రీరాంనగర్‌లో రూ.20 లక్షలతో సిసి డ్రైనేజి కాల్వలు, రూ.39 లక్షల సిసి రోడ్లు, 17 వార్డు చాణక్యపురి కాలనీలో రూ.70 లక్షలతో కమ్యూనిటీ హాల్, 15వ వార్డు బుధవారపేటలో స్మశానవాటికలో రూ.70 లక్షలతో మౌలిక సదుపాయాల కల్పనకు ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి మంత్రి శంఖస్థాపనలు చేశారు. మొత్తం దాదాపు రూ.2.00 కోట్ల నిధులకు సంబంధించి మంత్రి ఎంపీతో తొలిసారి అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరమంతా మౌలిక సదుపాయాల కల్పన పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. కమిషన్లు తీసుకునే అలవాటు, పనుల నాణ్యతలో రాజీపడే అలవాటు తమకు లేదన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యతలో అభివృద్ధి పనులు చేస్తే చాలు తమకు అదే సంతోషమన్నారు. నాణ్యత లోపిస్తే తదుపరి పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ప్రజాసమస్యలను దశలవారిగా పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని మంత్రి పేర్కొన్నారు. ఎంపీ మాట్లాడుతూ నగరంలో నగరాభివృద్ధికి కృషిచేస్తానని గతంలో అభివృద్ధి శూన్యమన్నారు. మంత్రితో కలిసి నగరాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని నగరాన్ని అన్నివిధాలుగా చేస్తామన్నారు. కార్య క్రమంలో డిపూ ్యటి మేయర్ సిద్దారెడ్డి రేణుక, కార్పొరేటర్లు, క్రైప పద్మలత, పల్లవి, శివమ్మ, అదనపు కమిషనరు రామలింగేశ్వర్, ఎంఈలు షాకిర్, శేషసాయి, ఎఈ జనార్ధన్, బాను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క మనిషి ఒక మొక్కను నాటాలి

**- ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి**



**ఎమ్మిగనూరు, జూలై18ప్రభాతవార్త:** పంచదనంతో ఆరోగ్యంగా ప్రజలు సంతోషముగా ఉంటారని ప్రతి ఒక్క మనిషి ఒక మొక్కను నాటి పర్యవరణాని కాపాడా లని శాసనసభ్య డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మైనార్టీ కాలనీలో మొక్కలను మునిసిపల్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పటుచేయగా ముఖ్యతిదిగా ఎమ్మెల్యే పాల్గోని మొక్కలను నాటారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ, గ్రామాల్లలో పంచదనంతో ఉండాలని దీనికి ప్రతిఒక్కరు కృషి చేయాలని దాదాపు 10000 వేల మొక్కలను నాటేందుకు పూనుకున్నారు.

**విస్తృతస్థాయిలో పలు శాఖాలును తనీఖి చేసిన ఎమ్మెల్యే :** పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలనందు డాక్టర్లతోసమావేశాని ఏర్పటుచేసి వార్డుల్లలో రోగుల పరిస్థితులను పరిశిలించి వారికి అన్ని విదాల సౌకర్యలను సమాకుర్చులని డాక్టర్లకు తెలిపి వారికి పలు సూచనలు తెలిపారు. తనీఖిచేసి మండల పరిధిలోని బనవాసిలో ఘనికృత వీరఅంబోతు కేంద్ర కార్యలయంలో తనిఖిలు నిర్వహించారు, పలు విదివిదానా లను అధికారులకు తెలియజేశారు, వెటర్నరీ పాలిటెక్నిక్ కాలెజ్‌ను పరిశిలించారు, అలగే కృషి విజ్ఞాన కేంద్రము, గురుకుల పాఠశాల్లలో విద్యర్థులతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో పట్టణ నాయకులు, మండల నాయకులు, అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# వాసంతి కోసం.. ముమ్మరంగా గాలిస్తున్న బృందాలు

- 12రోజులైనా శవం ఆచూకిలేనందున తల్లడిల్లిపోతున్న వాసంతి కుటుంబం
- ఎన్‌డిఆర్‌ఎఫ్ ఎపిఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు గాలించిన ఆచూకి శూన్యం
- అమ్మాయిపై అత్యాచారం హత్యచేసిన సంఘటన రాష్ట్రంలో సంచలనం



**పగిడ్యాల, జూలై 18,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి పరిధిలోకి కొత్త ఎల్లాల గ్రామానికి చెందిన వాసంతి (9)అమ్మాయిపై ఈనెల 7వతేదీ పాత ముచ్చుమర్రి గ్రామానికి చెందిన ముగ్గురు మైనర్ బాలురు అత్యాచారం చేసి హత్యచేసిన శవం మాయం చేసిన సంఘటన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. వాసంతి శవం కోసం ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కాలువ, సమీప ప్రా ంతమైన కృష్ణానదీ ప్రవాహం చుట్టూ గాలిస్తున్నారు. 12రోజులుగా వాసంతి శవం ఆచూకీ లేనందున వారి తల్లిద ండ్రులు బోయ మద్దిలేటి, సుజాతనలు తల్లడిల్లిపోతున్నారు. శవం ఆచూకికోసం ముందుగా పోలీసులు జాగిలం తెచ్చారు. పాతముచ్చుమర్రి పార్కు అంతా కలియతిరిగి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కాలువ వద్ద ఆగిపోయింది. రెండు దపాలు అదేవిధంగ జాగిలం అగిపోవడం జరిగింది. దీంతో ఎపి ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను రంగంలోకి దించడంతో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. ముగ్గురు మైనర్ బాలురు అత్యాచారం చేసి హత్యచేసి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కాలువలో వేశామనీ చెప్పడంతో బృందాలు సాంకేతిక పరిజ్ఞానంతో విస్తృతంగా అడుగడుగునిశితంగా పరిశీలించారు. ఈకాలువలో శవం లేదనీ తేల్చిచెప్పారు. ముచ్చుమర్రి పరివాహక ప్రాంతమంతా డోన్ కెమరాలతో గాలించారు. అయినా అచూకి లేదు. ముగ్గురు బాలురను పోలీసులు విచారించగా డిఐజి విజయరావు ఆధ్వర్యంలో వారిని గ్రామంలోకి వేరువేరు వాహనంలో తీసుకుని రాగా కొత్త ముచ్చుమర్రి స్మశానం,సమీపంలో ఉన్న బావి చూపించినా శవం ఆనవాలుకూడా కనిపించలేదు. అనంతరం వనముల పాడు స్మశానవాటికి చూపించారు. అక్కడ కూడా కనిపించకపోవడంతో వారిని తిరిగి పోలీస్ వాహనాలల్లో తరలించారు.ఇలా లాభం లేదనీ బాలురకు సంబంధించిన ఒక తండ్రిని, పెదనాన్నను పోలీసులు విచారించగా అమ్మాయిని హత్యచేయగా శవం పత్తికట్టెలో దాచిపెట్టి కనిపించకుండా తీసుకుని..

2లో

# సీజనల్ వ్యాధులను అరికట్టాలి

: అపరిశుద్ధత, నీటి కలుషితం వల్ల అంటువ్యాధులు వ్యాప్తి చెందకూడదు
: అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, జూలై 18, ప్రభాతవార్త :** జిల్లాలో డయేరియా, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను పూర్తిస్థాయిలో అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం సీజనల్ వ్యాధుల అరికట్టడంపై తీసుకోవాల్సి న చర్యల గురించి సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, మునిసిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు, ఈవో ఆర్డీ లు, మెడికల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం అయినందున గ్రామాలు, పట్టణాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పూర్తి స్థాయిలో అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. పారిశుద్ధ్యం, నీటి కలుషితం వల్ల అంటువ్యాధులు వ్యాప్తి చెందకూడదని, ఒక్క మరణం కూడా సంభవించకూడదని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు..అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. డయేరియా కి సంబంధించి స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించినప్పటికీ కూడా 1 లేదా 2 గ్రామాల్లో డయేరియా వల్ల బాధపడుతున్నారని, ఇకపై ఇలాంటి పరిస్థితి రాకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు, ఈఓఆర్డీలు, తహసీల్దార్లు షెడ్యూల్ రూపొందించుకొని ప్రతి వారంలో 4 గ్రామాలను సందర్శించాలన్నారు..ప్రతి గ్రామంలో 15 రోజులకు ఒకసారి ఓవర్ హెడ్ స్టోరేజ్ ట్యాంక్ శుభ్రం చేయించాలన్నారు.. సోర్స్ స్ తో పాటు చివరి గ్రామం వరకు క్లోరినేషన్ టెస్ట్ ను సక్రమంగా చేయాలన్నారు. త్రాగునీటి కి సంబంధించి ఎన్ని గ్రామాలకు వాటర్ సోర్సు ద్వారా, ఎన్ని గ్రామాలకు ట్రాన్స్పోర్ట్ ద్వారా నీటిని అందిస్తున్నారు, ఎక్కడైనా ఇంకా గ్రామాల్లో నీటి సమస్య ఉందా అనే వివరాలను కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, డిపివో, మునిసిపల్ కమిషనర్ లను అడిగి తెలుసుకున్నారు. ఆలూరు లో నీటి సమస్యను పరిష్కరించమని చెప్పాను కదా, ఏమైందని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని కలెక్టర్ ప్రశ్నించారు..అక్కడ నీరు ఉన్నప్పటికీ వాటర్ మ్యాన్స్ నీటిని వదలడంలో నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై సమగ్ర నివేదికతో శుక్రవారం తన వద్దకు రావాలని ఆలూరు ఎంపిడిఓ, మండల ఈ ఓ ఆర్ డి, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణంలో ఉన్న చెత్తను తొలగించుటకు సిబ్బందిని పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ కు కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# రైల్వేస్టేషన్ కొత్త రోడ్డు 40అడుగుల వెడల్పు చేయాల్సిందే

**- యంపి బైరెడ్డి శబరి**



**నంద్యాల, జూలై 18,ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల రైల్వే స్టేషన్ రోడ్డు అదునీకరణ పనుల్లో బాంగా చేపడుతున్న కొత్త రోడ్డు నిర్మాణం కూడా 40అడుగుల వెడల్పు చేయాలిని రైల్వే డిఅర్‌యం రామకృష్ణనుఎ కోరినట్టు యంపి బైరెడ్డి శబరి తెలిపారు. గురువారము అమె విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నంద్యాల రైల్వే స్టేషన్‌లో సుమారు రూ 25 కోట్లతో వివిద అదునీకరణ అబివృద్ధి పనులు చేపడుతోందని అందులో బాగంగానే రైల్వే స్టేషన్ ముందు నూనెపల్లె ములసాగర ం వైపు వెళ్లేందుకు ఉన్న 40అడుగుల ప్రదాన రహదారి బదులుగా ప్రతా ్యమ్నాయంగా పట్టణంవైపు మరో కొత్త రోడ్డు నిర్మాణం 30అడుగుల వెడల్పుతో చేస్తున్నారని పట్టణ జనాబా వాహనాల సంఖ్య పెరిగి ప్రస్తుతం ఉన్న 40అడుగుల రోడ్డు సరిపోవడము లేదని నంద్యాల పట్టణ భవిషత్తు అవసరాల దృష్ట్యా 40అడుగుల విస్తరణ చేయాల్సి ఉండగా అ రోడ్డుపై వాహనాల రాక పోకల నిలిపి కొత్తగా 30అడుగుల వెడల్పుతో నిర్మాణము చేస్తే రోడ్డుపై మళ్లించే ఏర్పాట్లు రైల్వే అదికారులుచేస్తునా ్నరన్న సమాచారముతో రైల్వే డిఅర్‌యం రామకృష్ణకు పట్టణ ప్రజల ఇబ్బంది ట్రాపిక్ కష్టాలు వివరించామని అమె చెప్పారు. ఉన్న 40అడుగుల రోడ్డే సరిపోక అనేక ట్రాపిక్ సమస్యలు ఎదుర్కొంటున ్న నంద్యాల రైల్వే ప్రయాణికులకు రోడ్డును వెడల్పు చేయాల్సి న అదికారులు 30అడుగుల వెడల్పుతో కొత్త రోడ్డు వేయడము ఏమిటని యంపి శబరి ప్రశ్నించారు.కొత్త రోడ్డు కూడా కనీసము 40అడుగల వరకు వెడల్పుతో నిర్మాణం చేస్తే బాగుటుందని డిఅర్‌యం దృష్టికి తీసుకెళ్లామని య ంపి చెప్పారు. నంద్యాల రైల్వే స్టేషన్‌లో త్వరలో రైల్వే అదికారులతో అదునీకరణ పనుల పురోగతిపై సమీక్ష చేస్తామని అమె తెలిపారు.

# పెండింగు పనులను పూర్తి చేయండి



**నంద్యాల, జూలై 18,ప్రభాతవార్తప్రతినిధి** జిల్లాలో రోడ్డు భవనాలు పంచాయితీరాజ్ శాఖ ద్వారా నిర్మిస్తున్న రహదారుల పెండింగు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి ఇంజనీరింగు అదికారులను అదేశించారు. గురువారము కలెక్టరు చాంబరులో అర్‌అండ్‌బి, పంచాయితీరాజ ఇంజనీరింగు అదికారులతో రోడ ండ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1512 కిలోమీటర్ల రోడ్డు విస్తరించి ఉందని ఇందులో బాగంగా 172 కిలో మీటర్లు ప్యాచ్ వర్క్ రోడ్ల పనులకు 5.48కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించారన్నారు. జిల్లాలో 840 కట్లో రూపాయలతో 94 పనులు జరగుతున్నట్లు అర్‌అండ్‌బి ఎస్ఈ కలెక ్టరుకు వివరించారు. ఇందులో 32కపనులు పూర్తి కాగా 32పనులు వివిద దశల్లో ఉన్నాయని మరో 12పనులు మొదలు కావాల్సి ఉందని 18పనులు ఎస్టిమేట స్థాయిలో ఉన్నాయని కల్కెరు వివరించారు. నంద్యాల కలెక్టరేట్ నిర్మాణం జనగానపల్లె బైపాస్ రోడ్డు ఇతర ప్రజా ప్రయోజనాలకు సంబందించిన రోడ్ల పనులకు ప్రతిపాదనలు ప్రభుతా ్వనిక పంపామని అర అండ్‌బి యస్ఈ కలెక్టరుకు వివరించారు. ప్రదానమంత్రి గ్రామాణ స్వరాజ్ యోజన కింద 23.63కోట్లతో 15 పనులు పూర్తయ్యాయని మరో మూడు పనులు పురోగతిలో ఉన్నాయిన కలెక ్టరుకు నివేదించారు. అంద్రప్రదేశ్ గ్రామీణ రోడ్ల ప్రాజెక్టు కింద 106 కోట్లతో 54పనులు మంజూరు అయ్యాయని ఇందులో 28పనులు పూర్తి కాగా 20పనులు పురోగతిలో ఉన్నాయని మరో 6పనులు ప్రార:భ దశలో ఉన్నామిన కలెక్టరు నివేదించారు. పెండింగులో ఉన్న రోడ్లు భవన నిర్మాణ పనులు నిర్ణీత షెడ్యూల ప్రకారము త్వరితగతిన పూర్తి చేయాలిని కలెక్టరుఅదేశించారు.

# వైసీపీ నాయకులు భూదందాలపైనే శ్రద్ధ పెట్టారు : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**నందికొట్కూరుటౌన్, జూలై 18, ప్రభాతవార్త :** గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నాయకులు ప్రజల సంక్షేమాన్ని, రాష్ట్ర అభివృద్ధిని పక్కనబెట్టి భూదందాలు, ఇసుక మాఫియా, మద్యం విక్రయాలపైనే దృష్టి సారించారని, దీంతో రాష్ట్ర ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. గురువారం పట్టణంలోని గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జయసూర్య మాట్లాడుతూ వైసీపీ హయాంలో నందికొట్కూరులో ఏ ఒక్క అభివృద్ధి జరుగలేదన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు, గృహాల నిర్మాణం అంటూ నివాస ప్రాంతాలకు దూరంగా జగనన్న కాలనీల పేరుతో చేపట్టిన ప్రాంతాల్లో సరైన సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ జగనన్న కాలనీలు ఏర్పాటు చేసిన స్థలాలను సైతం ముందస్తుగా రైతుల నుంచి వైసీపీ నాయకులు కొనుగోలు చేసి ప్రభుత్వానికి అధిక ధరకు విక్రయించి, అందులో కూడా తమ స్వార్థం చూపించారన్నారు. ఈ కాలనీలు ఏర్పాటు చేస్తారని భావించి ముందుగానే తక్కువ ధరకు కొనుగోలు చేసి అదే భూమిని ఎక్కువ ధరకు కాలనీలకు ఇచ్చి జేబులు నింపుకున్న ఘనతను ప్రజలు మరచిపోలేదన్నారు. నందికొట్కూరు పట్టణంలో అయితే పట్టణం ఒక చోట ఉంటే జగనన్న కాలనీ పట్టణానికి సంబంధం లేకుండా ఎక్కడో ఏర్పాటు చేశారన్నారు. ఇక్కడ జగనన్న కాలనీకి వెళ్లాలంటే సమీపంలోని గ్రామాలకే ముందుగా వెళ్లవచ్చన్నారు. పల్లెల్లో సైతం ఈ నిర్మాణాలు అలాగే చేశారన్నారు. ఇక మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మంచినీరు సరఫరా విషయంలో పూర్తిగా విఫలం అయ్యారన్నారు. మున్సిపాలిటీలో కేవలం వారికి అదాయం వచ్చే పనులను మాత్రమే చేసి విమర్శలు కొని తెచ్చుకున్నారన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 30 సంవత్సరాలు తమ పాలనే ఉంటుందనే ఉద్దేశంతో ఎక్కడ పడితే అక్కడ ప్రతి జిల్లాల్లో అనుమతులు లేకుండా పార్టీ కార్యాలయాలు, విశ్రాంత భవనాలు కట్టడం శోచనీయమన్నారు. పది కాలాల పాటు ప్రజలకు పనికి వచ్చే పనులు చేస్తే బాగుంటుంది గానీ, పాతికేళ్లైనా ప్రజలు విమర్శించేలా పనులు చేయకూడదన్నారు. ఈ సమావేశం కంటే ముందుగా 29 వార్డులో రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే గిత్తా జయసూర్య భూమిపూజ చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు జాకీర్‌బాష, భాస్కరరెడ్డి, మాజీ కౌన్సిలర్ సురేంద్ర బాబు, తెదేపా నాయకులు పలుచాని మహేశ్వరరెడ్డి, లాయర్ జాకీర్, ముర్తుజావలి, జమీల్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు : జిల్లా కలెక్టరు రాజకుమారి

- పలు ప్రభుత్వ కార్యాలయాలు అకస్మిక తనిఖీ
- పారిశుద్ధ్యంపై కలెక్టరు ఆగ్రహం





**బండిఆత్మకూరు, జూలై 18, ప్రభాతవార్తః** బండిఆత్మకూరు మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను అకస్మికంగా తనిఖీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని నంద్యాల జిల్లా కలెక్టరు రాజకుమారి అన్నారు. తనిఖీల్లో భాగంగా మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడున్న రోగులతో మాట్లాడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అందుతున్న వైద్యసేవలు, వైద్యసిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంరతం రికార్డులు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న ల్యాబ్‌ను పరిశీలించి వైద్యసిబ్బందికి పలు అదేశాలు జారీచేశారు. అనంతరం కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి గత ఏడాది ఉత్తీర్ణతశాతంపై అరాతీసి మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు, సిబ్బంది కృషిచేయాలన్నారు. గత సంవత ్సరం వచ్చిన ఉత్తీర ్ణతపై ఉపాధ్యాయులపట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం క్లాస్ రూంలకు వెళ్లి విద్యార్థినిల సమస్యలు తెలుసుకొని ఉపాధ్యాయుల పనితీరు అరాతీశారు. తరువాత అక్కడే ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీచేసి రికార్డుల నిర్వహణపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు రికార్డులను పకడ్బందిగా నిర్వహించాలని అయా, అంగన్‌వాడీ టీచర్లను సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం మండల కేంద్రమైన బండిఆత్మకూరులో పారిశుద్ధ్యం నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని జిల్లా కలెక్టరు రాజకుమారి అధికారులపై మండిపడ్డారు. అకస్మిక తనిఖీల్లో భాగంగా కస్తూరిబా ప్రాథమిక వైద్యకేంద్రం వెళ్లె రహదారిలో ఎక్కడికక్కడ పేరుకుపోయిన మురుగు, చెత్తా చెదారం, ప్రజలు నిత్యం నడిచే దారిలో మురుగునీరు నిల్వ ఉండడంపై పంచాయితీ కార్యదర్శి, అధికారులపై మండిపడ్డారు. రేపటిలోగా పారిశుద్ధ్యపనులు చేపట్టి, కాల్వల్లో పూడికతీత, రోడ్లపై చెత్తా చేదారం లేకుండా చేసి వీధులన్ని శుభ్రంగా ఉంచాలని ఇంచార్జీ ఎంపీడిఓ హానిఫ్‌ఖాన్‌ను అదేశించారు. పారిశుద్ధ్య నిర ్వహణపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. ఈమె వెంట సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి బిసి ని కలిసిన.. జిల్లా యస్‌పి



**నంద్యాల, జూలై 18,ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల యస్‌పి అదిరాజ్‌సింగ్ రాణి రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డిని మర్యాద పూర్వకముగా కలిసి పుష్పగుచ్ఛ ఇచ్చి శుబాకాంక్షలు తెలిపారు. గురువారము ఉదయం రోడ్డు భనాలశాఖమంత్రి బిసి జనార్ధనరెడ్డి తన స్వగృహములో యస్‌పి అదిరాజ్‌సింగ్ రానా కలిశారు అనంతరము అయన అరగంట పాటు మాట్లాడారు. ముఖ్యంగా జిల్లాలో హట్ టాపిక్‌గా మారిన ముచ్చుమర్రి విషయంపై మంత్రి అరా తీసినట్లు సమాచారము.

# కలెక్టరును కలిసిన జిల్లా యస్‌పి



**నంద్యాల, జూలై 18,ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల, జిల్లా యస్‌పి అదిరాజ్ సింగ్ రాణా జిల్లా కలెక్టరు జి.రాజకుమారిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుబాకాంక్షలు తెలిపారు. గురువారము కలెక్టరు చాంబరులో యస్‌పి కలెక్టరు కలిశారు అనంతరము ఇద్దరు కలిపి అరగంట పాటు జిల్లాలోని పలు విషయాలను చరి ్చంచినట్లు సమాచారము.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన జిల్లా ఎస్పీ



**కర్నూలు, జూలై 18, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. శ్రీనివాస రావును బుధవారం జిల్లా కోర్టు లో కర్నూలు జిల్లా నూతన ఎస్పీ జి. బిందు మాధవ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. పెండింగ్ కేసులను తగ్గించడానికి, లోక్ అదాలత్ ద్వారా అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యే విధంగా న్యాయశాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో పని చేసి బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయటం పై చర్చించారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం అందించేలా, పోలీసు శాఖ తరపున కృషి చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో జగనన్న ప్రాణవాయువే..?

**- కొత్త ప్రభుత్వం ఏర్పడి నెలలు గడిచిన బోర్డు మారని వైనం**

**ఆదోని,జూలై 18,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్న ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మాత్రం జగనన్న బోర్డు దర్శనమిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందించే ఆక్సిజన్ ప్లాంట్ మాత్రం జగనన్న ప్రాణవాయువు అవుతుందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇక్కడ అధికారులు జగనన్న మత్తు నిద్రలో ఉన్నారా..అని ఆదోని ప్రజానీకం అనుకుంటుంది.



# రైతులకు ఇస్తామన్న రూ.20వేల ఆర్థిక సహాయం ఇవ్వాలి

**కర్నూలు రూరల్,జూలై 18,ప్రభాతవార్త**



రైతులకు ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఇస్తామన్న రూ.20వేల ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలని ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని ఉల్చాల గ్రామ సచివాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023ఖరీఫ్‌లో రాయలసీమ, ఉత్తరాంధ్ర,నెల్లూరు,ప్రకాశం,పల్నాడు జిల్లాల్లో వర్షాభావ పరిస్థితుల కారణంగా తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. సుమారు 350 మండలాల్లో 25లక్షల ఎకరాల్లో ఎలాంటి విత్తనాలు పడలేదని పంటలు వేసిన సుమారు 30 లక్షల ఎకరాల్లో కరువు కారణంగా పంటలు దెబ్బతిని దిగుబడి రాక రైతులు,కౌలు రైతులు పెద్దఎత్తున నష్టపోయిరని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన రెండేళ్లలో జూన్,జూలై మాసంలో పంట భీమా పరిహారాన్ని ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేసిందని 2023లో ఖరీఫ్‌కు సంబంధించిన కరువు తుఫాన్లతో నష్టపోయిన రైతులకు పంట భీమా పరిహారం ఈ ఏడాది ఇప్పటివరకు జమ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే 2023పంటల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు రూ.20వేల ఆర్థిక సహాయం చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఆ హామీని అమలు చేసి రైతులకు సహాయంగా నిలవాలని డిమాండ్ చేశారు. అలాగే మోటార్లకు మీటర్లు బిగించే విధానాన్ని వ్యతిరేకిస్తూ గతంలో రైతులు చేసిన పోరాటాల్లో భాగస్వామ్యం వైపు మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దానిని రద్దు చేస్తామని ప్రస్తుత మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని హామీ ప్రకారం మోటార్లకు మీటర్లు పెట్టే విధానాన్ని రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం సచివాలయ అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, రైతుసంఘం గ్రామ నాయకులు వెంకటయ్య, బడేసాహెబ్, నాగన్న, శివన్న, లోకన్న, కృష్ణ, మద్దిలేటి, ఈశ్వరయ్య ,సుభాన్ సాహెబ్, డివైఎఫ్ఐ నాయకులు ప్రకాష్, కిషన్, అంజి, రాము, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు,గర్భిణీస్త్రీలకు రక్తదానం చేసి.. వారి ప్రాణాలను కాపాడుకుందాం..!

**ఆదోని రూరల్,జూలై 18,ప్రభాతవార్త**



తలసేమియా చిన్నారులు,గర్భిణీస్త్రీలకు రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడుకుందామని ఆదోని జనసేవా సామాజిక సేవా సంస్థ కార్యదర్శి విరుపాక్షి అన్నారు. తమిళనాడు రాష్ట్రం వేలూరు పట్టణంలో సిఎంసి రాణిపేట్ మెడికల్ క్యాన్సర్ ఆసుపత్రిలో నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల గ్రామానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి కిడ్నీ,క్యాన్సర్ వ్యాధి ఉండడం వల్ల అత్యవసరంగా అరుదైన ఏ-విఈ బ్లడ్ 2యూనిట్స్ అవసరమైందని అయితే కర్నూలు ఆల్టర్ బ్లడ్ ఆర్గనైజర్ తిరుపతి తనకు సమాచారం ఇవ్వగానే రక్తదాత శ్రీరామ్‌కు ఫోన్ చేయగానే వెంటనే స్పందించిన శ్రీరామ్ ఆదోని నుండి వేలూరుకు దాదాపు అప్‌అండ్‌డౌన్ 900కి.మీలు ప్రయాణం చేసి రక్తదాత తమిళనాడు రాష్ట్రం వేలూరుకు వెళ్లి రక్తదానం చేశారు. శ్రీరామ్ ఎ-విఈ 4వసారి రక్తదానం చేయడం జరిగిందని అలాగే రాజశేఖర్ ఎ-విఈ 4వసారి రక్తదానం చేయడం జరిగిందని విరుపాక్షి స్వామి తెలిపారు. జనసేవా సామాజిక సేవ సంస్థ తరుపున సహాయం చేయడానికి ఎల్లప్పుడు ముందుంటానన్నారు.

# హెల్మెట్ వాడండి-ప్రమాదాలను నివారించండి

**- జడ్జి ఎంఎస్ భారతి**

**పత్తికొండ,జూలై 18,ప్రభాతవార్త :**



మోటార్ బైక్‌లపైన ప్రయాణం చేసే వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని జూనియర్ సివిల్ జడ్జి ఎంఎస్ భారతి అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు గురువారం పత్తికొండలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవాదులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు హెల్మెట్‌ల వాడకంపై స్థానిక కోర్టు నుంచి పాతబస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో తలకు గాయాలు కావడం వల్ల రక్తస్రావం అయ్యి ఎక్కువమంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ వాడటం వల్ల ప్రమాదాలను నివారించవచ్చున్నారు. ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరు హెలె్మట్లు వాడాలని జడ్జి సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి,ప్రధాన కార్యదర్శి మహేష్,ఏజిపి నరసింహయ్య, న్యాయవాదులు ఎల్లారెడ్డి,వెంకట్రాముడు, రమేష్‌బాబు, కృష్ణయ్య, ప్రసాద్ బాబు, మధుబాబు,దామోదర్ ఆచారి,అశోక్‌కుమార్,అరుణ్, రవికుమార్, వీరేష్,సూరజ్, హరి,నెట్టేకల్లు, చంద్రశేఖర్,రాజవర్ధన్‌రెడ్డి,ఎస్ఐ వెంకటేశ్వర్లు,లోక్ అదాలత్ సిబ్బంది, రవణమ్మ,ప్రసాద్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వాసంతి కోసం.. ముమ్మరంగా గాలిస్తున్న బృందాలు

**(మొదటి పేజీ తరువాయి ) :** మోటర్‌బైక్‌పై ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కాలువపై నుండి సంగెమేశ్వరం సమీపంలో శవానికి రాళ్ల కట్టివేశామనీ చెప్పారు. దీంతో ఆప్రదేశానికి ఎపిఎస్‌డిఆర్ఎఫ్ బృందాలను, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపట్టారు.శవం లభ్యంకాకపోవడంతో తప్పుడు సమాచారం ఎందుకు ఇచ్చావనీ పోలీసులు ప్రశ్నించగా మీరు పదేపదే వత్తిడి చేయడంతో చెప్పాననీ సమాధానం ఇవ్వడంతో మరోక మార్గం అన్వేషన మొదలు పెట్టారు. ముగ్గురు మైనర్ బాలురతోపాటు మరొక ఇద్దరిని అరెస్టుచేసి రిమాండ్‌కు పంపారు. అయితే గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. డిఎస్పీఆదేశాలమేరకు నూతనంగా ముచ్చుమర్రి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ గంగయ్య ఎపి ఎస్‌డిఆర్ఎఫ్ బృందం, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలతో కలిసి గురువారం ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కాలువా, సంగమేశ్వరం సమీపంలో కష్ణానది పరివాహక ప్రాంతంలో ముగ్గరంగా గాలింపు చర్యలు చేపట్టారు. వాసంతి శవం ఆచూకి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.శవం కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు నిరంతరం కొనసాగిస్తామనీ నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా నిందితులను హాజరుపరిచినప్పుడు తెలిపారు. ఒక వైపు విచారన మరొకవైపు గాలింపు చర్యలు కొనసాగుతాయనీ జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. వాసంతి సంఘటన రాష్ట్రంలో సంచలనంగా మారడంతో పోలీసులకు ఒక పెను సవాల్‌మారింది.

# ఎస్‌టి రిజర్వేషన్ సాధించడమే మా అంతిమ లక్ష్యం..

**ఆదోని రూరల్,జూలై 18,ప్రభాతవార్త**

ఎస్‌టి రిజర్వేషన్ సాధించడమే మా అంతిమ లక్ష్యమని విఆర్ఎస్ఎస్(వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి) నూతన కమిటీ మండల నాయకులు అరెకల్ నాగరాజు,దేవేంద్రలు అన్నారు. గురువారం విఆర్ఎస్ఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో మండల నాయకులుగా అరెకల్ నాగరాజు,దేవేంద్రలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోయలను ఎస్‌టిలోకి చేర్చేంతవరకు మా పోరాటం ఆగదన్నారు. గ్రామ,మండల,తాలుక స్థాయిలో వాల్మీకులను ఒక తాటిపైకి తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా గ్రామ,జిల్లా స్థాయిలో పోరాటాలకు శ్రీకారం చుడతామన్నారు. ప్రతి వాల్మీకి నడుంబిగించి ముందుకు రావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయ్యమని గ్రామస్థాయి నుండి ఎస్‌టి రిజర్వేషన్ కోసం బోయలు చిరకాల అంతిమ లక్ష్యం కోసం పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

# బాలికలను చదువులో ప్రొత్సహించాలి

**పాములపాడు, జూలై 18, ప్రభాతవార్త:** గ్రామాల్లో బాలికలను చదివించేందుకు తల్లిదండ్రులు ప్రొత్సహించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లలితా ప్రభావతి అన్నారు. గురువారం మండల పరిధిలోని మిట్టకందాల గ్రామంలో అంగన్‌వాడీ టీచర్స్ అధ్యక్షతన స్థానిక పాఠశాలల్లో బాలసభ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వేంపెంట సెక్టార్ సూపర్‌వైజర్ లలిత ప్రభావతి, అంగన్‌వాడీ వర్కర్స్, బాలికలు ర్యాలీ నిర్వహించి అనంతరం ఆమె మాట్లాడుతూ బాలికలు ఆట పాట అచరణలో ముందుండాలని సూచించారు. అంతేకాకుండా బేటి బచావో...బేటి పడావో అనే నినాదంతో బాలికల తల్లిదండ్రులు వారిని చదివించి సంరక్షించాలని సూచించారు. అలాగే పరిశుభ్రత, ఆరోగ్యం, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. లింగ వివక్షత లేకుండా చూడాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు శ్రీలత, సుజాత, అరుణమ్మ, వరలక్ష్మీ , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చదరంగం ఆట మెదడుకు పదును....

**నంద్యాల విద్య, జూలై 18, ప్రభాతవార్త:** ఆంధ్ర చెస్ సంఘం, జిల్లా సంఘం ఆధ్వర్యంలో రామకృష్ణ పీజీ కళాశాల అడిటోరియంలో ముని నాగలక్ష్మీ స్మారక 19 సంవత్సరాల లోపు బాలబాలికల చెస్ టోర్నమెంట్‌ను సోదరుడైన రాజేష్ సౌజన్యంతో గురువారం ఘనంగా ప్రారంభించారు. చెస్ సంఘం అధ్యక్షులు డా.గుర్రాల రవికృష్ణ, రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి, జిల్లా క్రీడాధికారి నరసింహారాజు, ప్రవేట్ పాఠశాలల నిర్వాహకులు సుధాకర్‌ల అధ్వర్యంలో టోర్నమెంట్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ చదరంగం మెదడుకు పదును పెడుతుందని క్రీడల వల్ల బాలబాలికల్లో మానసిక వికాసం కలగడంతో పాటు ఏకాగ్రత పెరుగుతుందన్నారు. 26 జిల్లాల నుంచి పొల్గొను క్రీడాకారులు చెస్ చాంఫియన్ పోటీల్లో విజేతలుగా నిలిచినవారిని రాష్ట్ర సంఘం తరుపున జాతీయస్థాయిలో పాల్గొంటారని తెలిపారు. విజేతలకు పథకాలు, ట్రోఫీలు, అందజేస్తామన్నారు. చీఫ్ అర్బీటర్ ఉదయ్, రామసుబ్బారెడ్డి, నిర్వాహకులు సుజాత, లయన్స్‌క్లబ్ సభ్యులు నిజాముద్దిన్, సుధాకర్‌రెడ్డి, సోమేసుల నాగరాజు, మామిళ్ళ నాగరాజు, నిమ్మకాయల సుధాకర్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక పాలసీ ఎక్కడ..

**కోసిగి, జూలై 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇసుకను ఉచితంగా అందిస్తామన్న హామీ గాలికి వదిలారని, ముఖ్యంగా జరుగుతున్నఇసుక దోపిడిని అరికట్టి గృహ నిర్మాణదారులను ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేసారు.. ఇసుక పాలసీ గురించి విచారించిన సిపిఐ మండల కార్యదర్శి గోపాల్ రైతు సంఘం మండల అధ్యక్షులు మూకప్పలు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడినకూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీని తీసుకొస్తామని చెప్పినప్పటికి రీచ్‌ల వద్దమాత్ర ఇసుక దోపిడి జరుగుతోందన్నారు.. ముఖ్యంగా ప్రభుత్వ చలాన రూ.88లు అని చెప్పి ఇప్పుడు టన్ను ఇసుకను రూ.335 ప్రకారం ఒక లారీ ఇసుకకు సుమారు రూ.8వేల వరకు తీసుకుంటున్నారని ఆరోపించారు.. ఇక అక్కడి నుండి లారీల యాజమాన్యంలారీల అద్దెలను భారీగా పెంచి రూ.18వేల నుండి రూ.22వేల వరకు వసూలు చేసుకుంటున్నారని తెలిపారు..కాగా లారీలనునియంత్రాల్సి న శాఖ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని కనీసం పేదవాడికి అవసరమైన ఇసుక ఇలా వేలల్లో విక్రయించడంసరికాదన్నారు.. దీనిపై ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టి సారించి ఇసుక దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేసారు.. ఇకపోతే కోసిగిలాంటి ప్రాంతం నుండి భారీ లారీలు ఇసుక లోడ్‌తో తిరుగుతుండడం వల్ల రోడ్లు అన్ని కూడా శిధిలావస్తుకు చేరుకున్నాయని,ద్విచక్ర వాహనాలను నడిపేందుకు కూడా అవకాశం లేని విధంగా రోడు ్ల అయ్యాయన్నారు.. కావున వీటిపై సంబందింత అధికారులుదృష్టి సారించి సమస్యను పరిష్కారించాలని లేనిచో జిల్లా వ్యాప్తంగా సిపిఐ పార్టీ తరుపున ఉద్యమాలు చేస్తామన్నారు..

# 4వ విడత జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు

**- జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్‌బాబు**

**కర్నూలు విద్య, జూలై 18, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభమైందని జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్ బాబు గురువారం స్థానిక బిర్లా కాంపౌండ్ జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం భాగోద్వేదంతో కోరుకున్నదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేస్తున ్న పోరాటంలో భాగమయ్యేందుకు ప్రతిఒక్క జనసైనికుడు ముందుకు రావాలన్నారు. 4వ విడత క్రియాశీలక సభ్యత్వం ఈనెల 18 నుంచి 28వ తేది వరకు జరగనుందని 18 సంవత ్సరాలు నిండిన ప్రతిఒక్క జనసైనికుడు వీరా మహిళలు సభ్యత్వ నమోదు చేసుకొని భీమా సదుపాయం పొందాలని క్రియాశీలక సభ్యత్వం పొందిన వారికి ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షల భీమా వర్తిసు ్తందని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గానికి 50 మంది వాలంటీర్లను నియమించామని సభ్యత్వం పొందాలనుకున్న జనసైనికుడు వారిని సంప్రదించాలన్నారు. అనంతరం జనసేన వాలంటీర్ల ఫోన్‌లో వారి చేతుల మీదుగా క్రియ మెంబర్షిఫ్ అప్లికేషన్‌ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నాయకులు పిబివి సుబ్బయ్య, మంజునాథ్, బజారి, సుధాకర్, సుమలత, సతీష్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారుడికి హెల్మెటే శ్రీరామరక్ష ; జడ్జి పి.జె.సుధ

**ఆదోనిలీగల్, జూలై18, ప్రభాతవార్త;** ప్రతి వాహనదారుడికి హెల్మెట్ శ్రీరామరక్ష అని ఆదోని 2వ అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ అన్నారు. ఈ మేరకు గురువారం ఆదోని మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణం నుంచి పట్టణంలోని ప్రధాన రోడ్ల వరకు హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి పి.జె.సుధ మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. నేటి యువత బైక్‌లపై మోజుతో హెల్మెట్ ఆడకుండా ప్రాణఃల మీదకు తెచ్చుకుంటున్నారన్నారు. ఇంటి నుంచి బయలుదేరే సమయంలో ఇంట్లో వారిని గుర్తు చేసుకోవాలని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో హెల్మెట్ కాపాడుతుందన్నారు. హెల్మెట్ వాడకంలో అలసత్వం వహించరాదన్నారు. నడిపే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించి డ్రైవింగ్ లైసెన్సు, వాహనం రికార్డులు అన్ని వెంట తెచ్చుకోవాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ ఎంవీఐ సిసిరాదీపిత , ట్రాఫిక్ సీఐ మంజునాథ్, ఏఎస్ఐలు లక్ష్మన్న, నరసింహులు, సీనియర్ న్యాయ వాదులు నాగేంద్రయ్య, నెట్టెకంటయ్య, సుందర్‌సింగ్, లోకేష్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# కౌలు కార్డుపై రైతులకు అవగాహన

**పత్తికొండ,జూలై 18,ప్రభాతవార్త**

కౌలు కార్డుపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయాధికారి వెంకటరాముడు తెలిపారు. గురువారం మండల పరిధిలోని హోసూరు గ్రామంలో కౌలు గుర్తింపు రైతులను ఎంపిక కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు గుర్తింపు కార్డు తీసుకోవడం వల్ల రైతులకి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలపై అవగాహన కల్పించామన్నారు. అలాగే గ్రామంలో కౌలుదారుడుగా యజమాని పొలం తీసుకుని సాగు చేసుకునే వారిని గుర్తించి కౌలు కార్డును పొందేలా రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు. కౌలుకార్డు తీసుకోవడం వల్ల పంటసాగు చేసే యజమానికి మరియు కౌలుదారుడికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ఎవరికి నష్టం కలగకుండ అందరికీ వర్తింపచేస్తాయని వాళ్లకున్న అపోహలు తెలియజేశామన్నారు. దీనివలన అకాల వర్షాలు వచ్చి నష్టపోయినప్పుడు పంట నష్ట పరిహారం,పంటల భీమా,అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కౌలు చేసుకునే రైతులకు మేలు జరుగుతుందన్నారు. కావున ప్రతిఒక్క యజమాని కౌలు తీసుకుని సాగు చేసే వారికి కౌలు హక్కు పత్రం పొందేటట్లు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. హోసూరు గ్రామంలో 27మంది కౌలుదారులకు పత్రాలను అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి తిమ్మయ్య,పంచాయతీ సెక్రటరీ,రైతు సేవా కేంద్రం సిబ్బంది,విహెచ్ఏ శివ,విఏఏ రమేష్,రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

# భూహక్కు చట్టం రద్దు చేయడంపై నరవ హర్షం..

**- రైతులను మోసం చేసేందుకే జగన్ చీకటి చట్టం తెచ్చారు**

**పెద్దకడుబూరు,జూలై 18,ప్రభాతవార్త**

రైతులను మోసం చేసేందుకే మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి భూ యాజమాన్య హక్కు అనే చట్టాన్ని తీసుకొచ్చారని చంద్రబాబునాయుడు సిఎం అయిన నెలరోజులకే ఆ చీకటి చట్టాన్ని రద్దు చేయడం పట్ల టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైతుల భూములను కాజేసేందుకే భూహక్కు చట్టం తెచ్చినట్లు స్పష్టమవుతుందన్నారు. రైతులు పంట భూములు కొనుగోలు చేస్తే కేవలం జిరాక్స్ కాపీలు మాత్రమే ఇచ్చి అసలైన పత్రాలు ప్రభుత్వం దగ్గర ఉంచుకుని మోసం చేశారన్నారు. రైతులకు ఎన్నో కష్టాలు తీసుకొచ్చే ఈ చీకటి భూ చట్టాన్ని సిఎం చంద్రబాబునాయుడు రద్దు చేసి రైతు పక్షపాతిగా మారాడని ఆయన కొనియాడారు. రాష్ట్ర రైతులందరి తరుపున సిఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందన్నారు.

# పాఠశాల కోసం పూర్వపు విద్యార్థి ఔదార్యం

**నందికొట్కూరు,జూలై 18,ప్రభాతవార్త:**



పట్టణంలో నడిబొడ్డున ఉన్న ప్రాథమికోన్నత (సంతగేటు)పాఠశాలలో అనేక సమస్యలు తిష్టవేశాయి. నిత్యం పాలకులు మరియు జిల్లా ఉన్నతాధికారులు వెళుతున్న పాఠశాల ముందరనే వెళుతున్న పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పాఠశాల దుస్థితి చూసి పూర్వపు విద్యార్థి శ్రీరామ థియేటర్స్ అధినేత రామిరెడ్డి స్పందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణస్వామిని కలిసి తన వంతుగా రూ.50వేలు విలువచేసే కంకరను ట్రాక్టర్లతో తరలిస్తానని దేనికైన ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ పాఠశాల భవనాలలో ఉర్దు పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, భవిత విద్యా కార్యాలయంతో పాటు మండల విద్యాధికారి కార్యాలయం ఉంది. అయిన పాఠశాల అభివృద్ధికి నోచుకోవడంలేదని దాతలైన ముందుకు వచ్చి అభివృద్ధికి సహాకరిస్తే తమ పిల్లల భవిషత్తుకు బాగుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.

# పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం, ఇన్సూరెన్స్ చెల్లించాలి

**ఆదోని రూరల్,జూలై 18,ప్రభాతవార్త**

2023ఖరీఫ్ సీజన్‌లో పంట నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం,ఇన్సూరెన్స్ చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న,మండల కార్యదర్శి రామాంజనేయులు అన్నారు. రైతుసంఘం,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం మండలంలో గణేకల్,హనవాలు గ్రామ సచివాలయాల ముందు ఆందోళనలు చేసి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం మండల నాయకులు భాష,హనుమంతరెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గోవిందు,అబ్దుల్ రహీంలు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొంతమందికి మాత్రమే పంట నష్ట పరిహారం ఇచ్చిందని మరికొంతమందికి నేటికీ నష్ట పరిహారం ఇవ్వలేదన్నారు. తక్షణమే పరిహారం రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కరువు వల్ల నష్టపోయిన రైతులకు కంపెనీల నుంచి రావాల్సి న ఇన్సూరెన్స్ మాత్రం ఏ ఒక్క రైతకు ఇవ్వలేదని వెంటనే ఇన్సూరెన్స్ చెల్లించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల మోటార్లకు మీటర్లు బిగించే విధానానికి గత ప్రభుత్వం సిద్దపడిందని ఈ ప్రభుత్వమైన దానికి స్వస్తి పలికి మోటార్లకు మీటర్లు బిగించరాదని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఉపాధి వేతనాలు తక్షణమే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కృష్ణ,గోవిందరెడ్డి, రమేష్,కొండయ్య,వైతాయన్న,ఎస్ తాయన్న,ఆయా గ్రామాల రైతులు,కూలీలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు శిక్షనా తరగతులు

**నందికొట్కూరు,జూలై 18,ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సమగ్ర శిక్షా వారి ఆధ్వర్యంలో తొమ్మిది మండలాలలో పని చేస్తున్న 88 మంది ఉపాధ్యాయులకు ఈ నెల 18 నుండి 27 వరకు శిక్షణా ఇవ్వబడుతుందని ఉపాధ్యాయులు తమ భోధనా వాతావరణాన్ని మెరుగు పరుచుకోవాలని కోర్సు కో-ఆర్డీనేటర్ పి.సుభాన్ తెలిపారు. ఇందులో తరగతి గదుల పరిశీలన, బోధన అను శిక్షనా ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మల్లికార్జునగౌడు, మధునాయుడు, రాంమోహన్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకోని షాపింగ్ కాంప్లెక్స్‌లు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటాం

**- ఆలూరు జనసేన ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప**

**ఆలూరు,జూలై 18,ప్రభాతవార్త :**

ఆలూరు పట్టణంలో ఎన్నో ఏళ్ల నుండి ప్రారంభానికి నోచుకోని షాపింగ్ కాంప్లెక్స్‌లు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప అన్నారు. గురువారం పట్టణంలోని పాతబస్టాండ్‌లో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కార్యకర్తలు,నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకప్ప మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అబివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తెదేపా,జనసేన,బిజెపి కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఆలూరు నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, రహదారి సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఐటి కోఆర్డినేటర్ రంజిత్ కుమార్, నాయకులు చత్రపతి, అరవిందు, చంద్ర,వీరేష్,అశోక్,మాజీ ఆర్మీ రామాంజనేయులు,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకాన్ని తక్షణమే అమలు చేయాలి

**నందికొట్కూరు,జూలై 18,ప్రభాతవార్త:** అన్నదాతు సాగుకు ఉపక్రమిస్తున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న అన్నదాత సుఖీభవ పథకాన్ని తక్షణమే అమలు చేసి రైతులను ఆదుకోవాలని వ్యవసాయ కూలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రైతు వ్యా.కా.స. నాయకులు డిమాండ్ చేశారు. గురువారం అల్లూరు గ్రామ సచివాలయంలో పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి అన్నదాత సుఖీభవ పథతకం కింద ప్రతి రైతుకు పంట పెట్టుబడి కింద రూ.20వేలు ఆర్థిక సహాయం చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాభాష, నారాయణ, చిన్న సవారి, భూషన్న, షేక్షావలి, అనురాధ, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

# కార్మీకుల అక్రమ తొలగింపులు ఆపాలి

**నందికొట్కూరు,జూలై 18,ప్రభాతవార్త:**



రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఉద్యోగులకు కార్మీకులకు అండగా ఉంటామని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేశారని అయితే నేడు అక్రమంగా బలవంతంగా తొలగింపులు చేస్తున్నారని సిఐటియు జిల్లా అధ్యక్షులువి. ఏసురత్నం, జిల్లా ఉపాధ్యాక్షులు బాస్కర్‌రెడ్డి పట్టణ కార్యదర్శి గోపాలక్రిష్ణ ఆరోపించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్డాడుతు మధ్యాహ్న భోజన కార్మీకులను, వివోఏలు,స్వచ్ఛభారత్ కార్మీకులను అక్రమంగా తొలగించే చర్యలు చేపట్టారన్నారు. కొత్తగా ఉద్యోగాలు ఏర్పాటు చేసి తమ అనుకూలకులకుఇవ్వాలే కాని ఉన్నవారిని తొలగించడం దారుణమని కార్మీకుల పొట్టలు కొట్టడం సరిఅయినది కాదని వెంటనే ప్రభుత్వం ఈ చర్యలను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# బాలిక కుటుంబానికి ఎంఎల్ఏ ఆర్థిక సహాయం

**సుంకేశ్వరి(మంత్రాలయం),జూలై 18,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో గతవారం రోజులక్రితం అతిసార వ్యాధితో జ్యోతిఅనే బాలిక మృతి చెందింది.సమాచారం తెలుసుకున్న ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి వారి కుటుంబాన్ని ఆదుకునే నిమిత్తం వారి కుటు ంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సహాయం చేశారు.గురువారం గ్రామ సర్పంచ్ ముక ్కరన్న,మాజీ ఎంపిటిసి రఘునాథ్‌రెడ్డి చేతులమీదుగా ఈ నగదును అందజేశారు.వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎంఎల్ఏ హామీ ఇచ్చారు.వీరివెంట వైసిపి నాయకులు కురువ శ్రీనివాసులు,ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# కౌలు రైతులకు భూ యజమానులు సహకరించాలి


**- వ్యవసాయ సంచాలకులు అరుణకుమారి**



**పెద్దకడుబూరు,జూలై 18,ప్రభాతవార్త :** కౌలు రైతులకు భూ యజమానులు సహకరించాలని వారికి ప్రభుత్వం అందించే కౌలు దృవీకరణ పత్రం మీద భూ యజమానులు సంతకం చేయడం వల్ల భూ హక్కులు కోల్పోయారని ఈ విషయాన్ని ప్రతి రైతు గుర్తుంచుకోవాలని ఆదోని వ్యవసాయ సంచాలకులు అరుణకుమారి అన్నారు. గురువారం మండల పరిధిలోని నౌలకల్ గ్రామంలో ఆర్‌బికె కేంద్రం నందు మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో కౌలు కార్డు ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌలు రైతులు కౌలు దృవీకరణ పత్రం తీసుకోవడం ద్వారా వారికి ప్రభుత్వం అందించే సబ్సీడీ ఎరువులు,విత్తనాలు,మందులు అందుతాయని కౌలుకార్డు లేకపోతే బయట మార్కెట్‌లో అధిక ధరలకు తెచ్చుకోవాల్సి న పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి కౌలు కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని ఏఓను ఆదేశించారు. కౌలు దృవీకరణ పత్రం మీద ఇంకా ఎవరైనా భూ యజమానులు సంతకం చేయనట్లయితే అన్ని విషయాలు తెలుసుకుని సంతకం పెట్టి కౌలు రైతులకు సహకరించాలని ఆమె కోరారు. అనంతరం తారాపురం గ్రామంలో వేరుశనగ పంటను పరిశీలించారు. ఆర్‌బికె కేంద్రంలో ఉన్న ఎరువుల స్టాక్ పాయింట్‌ను పరిశీలించారు. ఆర్‌బికె కేంద్రాల ద్వారా ఎరువులను రైతులకు సకాలంలో అందించి వాటి ద్వారా వచ్చిన డబ్బును ప్రభుత్వానికి జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈఓ బజారి,టిడిపి నాయకులు నాగేష్,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌టి రిజర్వేషన్ మా లక్ష్యం..

**- విఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నరసింహులు**



**ఆదోని,జూలై 18,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వాల్మీకుల ఐక్య ఉద యమాలతో వాల్మీకి ఎస్‌టి రిజర్వేషన్ సాధన మా అంతిమ లక్ష్యమని ఉద్యమాలు ఉద్భవించాల్సి న సమయం ఆసన్నమైందని విఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నరసింహులు పిలుపునిచ్చారు. గురువారం శ్రీ మంగళాంజనేయస్వామి దేవాలయంలో వాల్మీకి సంఘం సీనియర్ నాయకులు రామ్‌భీమ్ నాయుడు అధ్యక్షతన వాల్మీకి కులబంధువులతో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నరసింహులు మాట్లాడుతూ గతంలో వాల్మీకి కులాలను దృష్టిలో ఉంచుకుని అనేక సంఘాలు ఏర్పాటు చేసుకుని అధికార రాజకీయ పార్టీల పదవులకు లోబడి ఉద్యమాలను నీరుగార్చారన్నారు. ఇకమీదట జరగబోదని ఊపిరి ఉన్నంతవరకు జాతి కోసమే ఉద్యమిస్తామన్నారు. సుదీర్ఘ ఏళ్ల పాటు వాల్మీకి ఎస్‌సి రిజర్వేషన్ కోసం ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందని కనీసం ఆంధ్ర రాష్ట్రంలో వాల్మీకులు బిసిలన్న విషయం కూడా కేంద్రప్రభుత్వానికి తెలియదన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రాంతాలలో కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో ఐదేళ్లలోపు ఎస్‌టి రిజర్వేషన్ సాధించుకోవడానికి సాధ్యపడుతుందని గ్రామస్థాయి నుంచి మండలం,పట్టణం,జిల్లా కమిటీలను ఏర్పాటు చేసుకుని ఉద్యమాలను ఉదృతం చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర మంత్రులతో,ప్రధానమంత్రితో అవసరమైతే రాష్ట్రపతితో కలిసి మన ఎస్‌టి రిజర్వేషన్ పట్ల విన్నవిస్తామన్నారు. అనంతరం విఆర్ఎస్ఎస్ కమిటీని ఏర్పాటు చేయగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామ్‌భీమ్ నాయుడుతో పాటు పలువురిని కమిటీలో చేర్చుకున్నారు.

## జర్నలిస్టులపై చేసిన అసభ్య వ్యాఖ్యలపై నిరసన



**ఆత్మకూరు జూలై18,ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని గురువారం పట్టణంలోని ప్రభుత్వ అతిది గృహం నుంచి కర్నూ లు - గుంటూరు జాతీయ రహా దారిపై గౌడ్‌సెంటర్‌లో జర్నలిస్టుల యూనియన్ సంఘాలు, బిజెపి, జనసేన, సిపిఎం, సిపిఐ, బిసి సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున్న రాస్తారోకో నిర్వహించడం జరిగింది. అనంతరం తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో విజయసాయిరెడ్డి చిత్రాలను దగ్ధం చేసి, డిప్యూటి తహశీల్దార్ వినతిపత్రం అందజేశారు. ముందుగా ఎపియుడబ్ల్యుజే నంద్యాల జిల్లా ప్రింట్ మీడియా కార్యవర్గ సభ్యులు సగినాల రవికుమార్, ఎలా్రక్టానిక్ మీడియా ఉపాధ్యాక్షులు దుద్యాల చంద్రయ్య, శ్రీశైలం నియోజకవర్గం ఎపిడబ్ల్యుజే అధ్యక్షులు కమతం వెంకటకృష్ణ, ఉపాధ్యాక్షులు సైపుద్దిన్, ఎపిఎంఎఫ్ యూనియన్ నాయకులు 10టివి సుధాకర్, ఓబులేసుతో పాటు సీనియర్ పాత్రికేయులు సత్యపీటర్, శీలం శేషు, టివి9 శివగౌడ్, టివి5 జలంధర్, నరసింహా, పుల్లయ్య, చంద్ర, మాటివి నాగరాజు, ఎన్‌టివి రాజు, పఠాన్‌వలిఖాన్, ఆంధ్రప్రభ రూరల్ సల్మాన్‌ఖాన్, బాష్కర్‌గౌడ్, రాజు, మెట్రో చంద్ర, బాలరాజుతో పాటు పలువురు ప్రింట్ ఎలా్రక్టానిక్ మీడియా ప్రతినిధులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా బిజెపి సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది సుదర్శనం, జనసేనా శ్రీరాములు, సిపిఎం రణదీర్, రామ్‌నాయక్, సిపిఐ ప్రతాప్, బిసి సంఘం నాయకులు రామకృష్ణలు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు వారదిగా పనిచేసే జర్నలిస్టులపై అనుచిత వాఖ్యాలు చేయడం సరైందికాదని వామపక్ష నాయకులు విమర్శించారు. జర్నలిస్టులపై చేసిన అనుచిత వ్యాఖ్యాలు సరైంది కాదని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిపై అగ్రహాం వ్యక్తంచేశారు. ప్రభుత్వం తక్షణమే విజయసాయిరెడ్డిని అరెస్టు చేయకపోతే జర్నలిస్టుల సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున్న ఆందోళనలు చేసేందుకు సిద్దమవుతామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిద పత్రిక ప్రతినిధులు, వామపక్షాల నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

## మల్యాలలో బాలసభ



**నందికొట్కూరుటౌన్, జూలై 18, ప్రభాతవార్త :** మండలంలోని మల్యాల గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రం మూడవ సెంటర్లో పిల్లల తల్లిదండ్రులకు, బాలింతలకు, గర్భవతులకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో బాలసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ తల్లిదండ్రులు లింగ వివక్ష చూపకుండా అడపిల్లలను మగ పిల్లల వలే సమానంగా పెంచాలన్నారు. కిశోర బాలికల వ్యక్తిగత పరిశుభ్రత, రుతుక్రమము జాగ్రత్తలు వివరించారు. గర్భవతి అని నిర్ధారణ అయిన వెంటనే అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేయించుకోవాలని, అంగన్‌వాడీ సెంటర్‌లో ఇచ్చే పౌష్ఠికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బేటీ బచావో..బేటీ పడావో కార్యక్రమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షకురాలు రేణుక, అంగన్‌వాడీ కార్యకర్తలు కృష్ణవేణి, రామలక్ష్మి, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోట్ల చొరవతో ఎంబాయికి ఆర్టీసీ బస్సు పునరుద్దరణ



**బేతంచెర్ల, జూలై 18, ప్రభాతవార్త:** డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి చొరవతో డోన్ నుండి వెల్దుర్తి మీదుగా ఎంబాయి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని పునరుద్దరించడం పట్ల గురువారం గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఈ బస్సు సర్వీస్ నడుస్తుండేదని అనివార్య కారణాలతో అధికారులు ఈ సర్వీసును నిలిపివేయడంతో విద్యార్థులు, ఇతర ప్రయాణీకులు, రైతులు వెల్దుర్తి, డోన్ వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. దీని పై స్పందించిన ఎమ్మెల్యే కోట్ల డోన్ డిపో అధికారులతో మాట్లాడి బస్సు సర్వీసును డోన్ నుండి వెల్దుర్తి, రామళ్లకోట మీదుగా ఎంబాయికి బస్సు నడిపేలా చర్యలు తీసుకోవడం జరిగింది. ఎమ్మెల్యే స్పందన పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రైతులకు పెట్టుబడి సాయం రూ.20వేలు హామీని అమలు చేయాలి - ఏపీ రైతు సంఘం



**బేతంచెర్ల, జూలై 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలను అందజేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ యక్షులు వి.సుబ్బరాయుడు, మండల అధ్యక్షులు నీలం కృష్ణారెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం, అంబాపురం గ్రామ సచివాలయాల్లో రైతుల సమస్యలతోపాటు ఉపాధి హామీ కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతులు, ఉపాధి హామీ కూలీలతో కలిసి మండల కార్యదర్శి రాంమోహన్ ఆధ్వర్యంలో వారు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పంటల బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు యాజమాన్యం సంతకం లేకుండానే గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకంలో 100 రోజుల పనిదినాలను 200 రోజులకు పొడిగించడంతోపాటు దినకూలీ రూ.600లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు ప్రభుత్వం అందించే అన్ని రాయతీలను వర్తింపజేయాలన్నారు. అలాగే రైతులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. రూ.2లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేరళ తరహాలో అమలవుతున్న రైతు రుణవిమోజన చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటే వ్యవసాయ కార్మికుల పరిస్థితి మరింత దుర్భరంగా ఉందని వారన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రాలను ఉన్నతాధికారులకు పంపాలని కోరగా అందుకు అధికారులు సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో సెక్రటరీలు యు.కృష్ణమూర్తి, వ్యవసాయ కార్యదర్శి యశోద, వీఆర్వో కృష్ణమూర్తి, రైతులు దారం పుల్లారెడ్డి, వెంకటసుబ్బయ్య, ఈశ్వర్‌రెడ్డి, పీరం సాహెబ్, తిరుపతిరెడ్డి, అరిగెల శేఖర్, బాలవెంగన్న, బి.వి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## వాసంతిని హత్య చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలి



**ఎమ్మిగనూరు, జూలై 18ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పగిద్యాల మండలములోని ముచ్చుమర్రి గ్రామానికి చెందిన మైనర్ బాలి వాసంతిని హత్య చేసిన నిందితులను కఠనంగా శిక్షించాలని ఎమ్మిగనూరు పట్టణంలో మనవతా వాదు జేఏసి ఆధ్యర్యంలో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా గురువారం స్థానిక పట్టణంలోని బాలికల పాఠశాల నుండి మనవతావాదుల జేఏసి ఆధ్వర్యంలో పలు ప్రధాన రహదారులలో శాతియుత ర్యాలిగా సోమప్ప సర్కిల్ నందు మనవహారంగా ఏర్పడి హత్య చేసిన నిందితులకు కంఠనమైన శిక్షలు విధించాలని ఇలాంటివి మళ్లి పూనావృతం కాకుండా చేయాలని ప్రభుత్వంని డిమాండ్ చేశారు. అదేవిధంగా వసంతి కుంటుబానికి నష్ట పరిహారం క్రిందా రూ 25లక్షలు ఇవ్వాలని అలగే వారి కుంటుబానికి ప్రభుత్వ ఉద్యోగాని సమకుర్చలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా సమస్యలతో కూడిన వినితి పత్రని స్థానిక తహశీల్దర్‌కు సమర్పించారు. ఈకార్యక్రమంలో జేఏసి నాయకులు శ్రీనివాసనాయుడు, కొండయ్య,దేవేంద్రబాబు, పంపన్నగౌడ్,యాపిలయ్య, ఖాదర్, అనీష్, ఎర్రన్న,పంపణ గౌడ్,షబ్బీర్ గణేష్,రంగన్నలు మాట్లాడుతూ హత్య జరిగి 12 రోజులు గడుస్తున్న ఇంతవరకు ఆచిన్నారి ఆచూకి కనిపెట్టడంలో పోలిసులు విఫలం చెందరని కావున్న ఇప్పటికైనా పైస్థాయి అధికారులు తగిన చర్యలు తీసుకోని బాధితులకు నాయ్యం చేసి నిందుతులను కట్టినంగా శిక్షించాలని వారు కోరారు.

## రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయండి




**కర్నూలు మున్సిపల్, జూలై 18, ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఈనెల 24, 25, 26 తేదిల్లో మదనపల్లిలోని హార్సిలీ హిల్స్లో జరగనున్నాయి. ఈశిక్షణా తరగతుల్లో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకోవడం జరుగుతుందని, అలాగే పర్మినెంట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న డిఏ, ఆరియర్స్, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికుల క్రమబద్ధీకరణ, సమ్మెకాలపు వేతనాలు చెల్లింపు గురించి చర్చించినట్లు నేడు ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో విడుదల చేసిన పత్రికా ప్రకటలో ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునియప్ప, ఏపీ మున్సిపల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులిగం మద్దిలేటి, ఏఐటియుసి నగర కార్యదర్శి జి చంద్రశేఖర్, నగర ఉప ప్రధాన కార్యదర్శి జి. రామాంజనేయులు తెలిపారు. కర్నూలు జిల్లాలోని మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు మదనపల్లిలో 24,25,26 తేదిల్లో జరుగు రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణా తరగతులకు కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు నుండి హాజరుకావాల్సిందిగా వారు పిలుపునిచ్చారు.

## చిప్పగిరి ఎంపిపి కారు పైకప్పు ధ్వంసం..!



**ఆలూరు,జూలై 18,ప్రభాతవార్త :** చిప్పగిరి ఎంపిపి జూటూరు హేమలత కారు పైకప్పు బుధవారం రాత్రి ధ్వంసం చేసినట్లు ఎంపిపి భర్త చిప్పగిరి వైసిపి మండల కన్వినర్ జూటూరు మారయ్య తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ బుధవారం రాత్రి తాము ఇంట్లో నిద్రిస్తుండగా ఇంటి ముందు బయట ఉన్న కారు పైకప్పు,అద్దాలను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లతో కొట్టి ధ్వంసం చేసినట్లు తాను ఉదయం 11గంటల సమయంలో బయటకు వెళ్లడానికి కారు వద్దకు రాగా గమనించి గుంతకల్ టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాను చిప్పగిరి మండల వైసిపి మండల కన్వినర్‌గాను తన భార్య హేమలత చిప్పగిరి ఎంపిపిగాను రాజకీయంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో తమ ఎదుగుదలను ఓర్వలేని వారు తమ కారును ధ్వంసం చేసి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. గుంతకల్ హనుమాన్ జంక్షన్ రైల్వే ట్రాక్ పక్క 2వ వీధిలో తాను చాలా ఏళ్ల నుండి అద్దె ఇంట్లో ఉంటున్నట్లు తెలిపారు. తనకు జరిగిన అన్యాయంపై పోలీసులు విచారణ చేసి భాద్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ధ్వంసమైన కారును పరిశీలించిన ఎమ్మెల్యే విరుపాక్షి : చిప్పగిరి ఎంపిపి దేగులపాడు జూటూరు హేమలత కారు పైకప్పును బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారన్న విషయం తెలుసుకున్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి గుంతకల్‌లోని ఎంపిపి నివాసానికి గురువారం సాయంత్రం వెళ్లి కారు పైకప్పును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ ఎంపిపి,కన్వినర్‌కు సంబంధించిన వాహనాన్ని అర్ధరాత్రి కారు పైకప్పు,అద్దాలు ధ్వంసం చేయడం మంచిపద్ధతి కాదన్నారు. ధ్వంసం చేసిన వ్యక్తులను పోలీసులు పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఇలాంటివి తిరిగి పునరావృతం కాకుండ పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,స్థానిక పోలీసులతో పాటు అనంతపురం జిల్లా ఎస్పిని ఎమ్మెల్యే కోరినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట చిప్పగిరి మాజీ ఎంపిటిసి మల్లికార్జున,లోకనాథ్,నారాయణస్వామిలు వున్నారు.

## రైతుల పరిహారం పెంపుపై ఆర్డీఓ పరిశీలన



**గడివేముల, జూలై18, ప్రభాతవార్త;** మండలంలోని గ్రంధివేముల, చిందుకూరు, బూజు గ్రామాల్లో హై పవర్ టెన్షన్ పోల్స్ ఏర్పాటుకు రైతులకు పరిహారం పెంచాలని గతంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లా ఉన్నతాధికారి ఆదేశాల మేరకు గురువారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ మల్లికార్జునరెడ్డి రైతులతో, పవర్ గ్రిడ్ అధికారులతో సమావేశమయ్యారు. రైతులతో పోల్స్ ఏర్పాటుపై పరిహారాన్ని అడిగి తెలుసుకున్నారు. హై టెన్షన్ పోల్స్ ఏర్పాటుకు 7 సెంట్ల స్థలం అవసరమవుతుందని, పవర్ గ్రిడ్ నుంచి సెంటుకు రూ.45000 చొప్పున ఏడు సెంట్‌లకు రూ.3,15,000 అందజేస్తారని, రోడ్డుకు సమీపంలో ఉన్న పొలాలకు సెంటుకు రూ.90 వేలు చొప్పున రూ.6.30 లక్షలు పరిహారం అందజేస్తారన్నారు. కానీ రైతులు పరిహారాన్ని పెంచాలని ఆర్డీఓకు విన్నవించుకున్నారు. అధికారులు పొలాలను సందర్శించి పరిశీలించారు. నివేదికను ఏర్పాటు చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జమానుల్లాఖాన్, సీనియర్ అసిస్టెంట్ ఎల్లో సుబ్బయ్య, మండల సర్వేయర్ శివప్రసాద్, వీఆర్వోలు ఇందిరమ్మ, అనిల్‌కుమార్‌రెడ్డి, సర్వేయర్లు ప్రమోద్, విజయ, రైతులు పాల్గొన్నారు.

## నాణ్యత లేని విత్తన నమూనాల సేకరణ



**కోడుమూరు, జులై 18, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలోని శివరామ ట్రేడర్స్ లో నాణ్యత లేని విత్తనాల నమూనాలను గురువారం మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ సేకరించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ సందర్భంగా రైతులకు అవసరమయ్యే విత్తనాలు ,పురుగుల మందుల విక్రయాలపై స్థానిక వ్యవసాయ అధికారులు నిరంతరం నిఘా ఉంచారు. రైతులకు విక్రయించే విత్తనాలు,క్రిమీ సంహారక మందులను నాణ్యత కూడిన వాటినే విక్రయించాలని హెచ్చరించారు. రైతులకు విక్రయించే వాటికి తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలని, ఎక్కడైన నాణ్యత లోపించిన విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. ప్రస్తుతం శివరామ ట్రేడర్స్ లో నాణ్యతలేని మూడు కంపెనీలకు చెందిన నమూనాలను సేకిరించి వాటిని తిరుపతి విత్తన పరీక్షా కేంద్రానికి పంపిస్తున్నట్లు చెప్పారు. సీడ్స్,ఎరువులు,క్రిమీ సంహారక మందులకు సంబంధించిన కంపెనీలన్నీ ప్రభుత్వం అనుమతించిన వాటినే విక్రయించాలన్నారు.

## పట్టణాభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తాం ; సీపీఐ నాయకులు

**ఆదోనిటౌన్, జూలై18, ప్రభాతవార్త;** అభివృద్ధిలో ఆదోని పట్టణం పూర్తిస్థాయిలో వెనకబడి ఉందని ఆదోని అభివృద్ధి జరగాలంటే మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డుకు ఇరువైపులా దుకాణాలను, హోటళ్లను తక్షణమే తొలగించి పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్.సుదర్శన్, సీపీఐ సీనియర్ నాయకులు కె.లక్ష్మిరెడ్డి, జిల్లా సమితి సభ్యులు టి.వీరేష్ అన్ననరు. గురువారం స్థానిక ఏఐవైఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. పత్తికొండ రోడ్డు నుంచి ఆలూరు రోడ్డు వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం తొందరలో పూర్తి చేయాలన్నారు. అప్పుడే ట్రాఫిక సమస్య తగ్గుతుందని, బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం ఇళ్ల స్థలాలు ఇచ్చిన వారికి వారి ఆస్థి విలువలను బట్టి వారికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పట్టణాభివృద్ధిలో అన్ని రాజకీయ పార్టీలు ప్రభుత్వ అధికారులకు సహకరించాలని, కొంతమంది హోటల్ యజమానులు రాజకీయ పార్టీల నాయకులను అడ్డుపెట్టుకొని దుకాణాల తొలగింపుకు అడ్డుపడుతున్నారన్నారు. నడి రోడ్లపై విచ్చలవిడిగా ప్రయివేట్ బస్సులు, స్కూటర్లు ఎక్కడ పడితే అక్కడ రోడ్డుకు అడ్డంగా పార్కింగ్ చేస్తున్నారని, అలాంటి వారిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎ.విజయ్, లక్ష్మినారాయణ, సీపీఐ నాయకులు రాము, శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రమేష్, అంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## కుష్టివ్యాది లక్షణాలపై అవగాహణ ర్యాలీ



**నంద్యాల, హస్పటల్, జూలై 18,ప్రభాతవార్త :** నంద్యాల పట్టణంలో డియంహెచ్, వెంకటరమణ అద్వర్యంలో వైద్య అరోగ్య కార్యాలయం నుండి టెక్కె వరకు కుష్టివ్యాది లక్షణాలపై అవగాహణ ర్యాలీ చేపట్టారు. ఈసందర్భముగా డియంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లా ప్రజలు మరియు వైద్య అరోగ ఓయ సిబ్బంది కలిసికట్టుగా పనని చేసి కుష్టు వ్యాదిని నిరూ ్మలిద్దామని పేర్కొన్నారు. జూలై 18వ తేది నుండి అగస్టు 2వ తేది వరకు లేప్రసి కెసి డిటెకషన్ క్యాంపెయిన్ ద్వారా 16రోజుల పాటు వైద్యసిబ్బంధి మరియు అరోగ్యసిబ్బంది ఇంటి ఇంటికి తిరగి పరీక్షలు జరుతారన్నారు. ఈకార్యక్రమంలో డాక్టరుశారదాబాయి, పోగ్రాం అపీసరు జగదీశ్‌చంద్రరెడ్డి డాక్టరు సునీత, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ మీకు ,మీ కుంటుబానికి రక్షణ కవచము-.జర్జి



**కోవెలకుంట్ల, జూలై 18,ప్రభాతవార్త :** ద్విచక్రవాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ దరించడము ఎంతో శ్రేయస్సు కరమని అది దరించడము వల్ల మీకు,మీ కుటుంబానికి రక్షణ కవచము మాదిరగా ఉపయోగపడుతుందని జూనియర్ సివిల్ జర్జి అబ్దుల్ రహెమాన్ సూచించారు. హైకోర్డు అదేశాల మేరకు కోవెలకుంట్ల పట్టణంలోస్థానిక జమ్మలమడగు చౌరస్తా నుండి గ్రామ పంచాయితీ నాల్గురోడ్ల కూడలి,పాతస్టేట్ బ్యాంకురోడ్డు సంత పేట, గాందిసెంటరు వరకు జూనియర్ సివిల్ జర్జి అబ్దుల్ రహెమాన్ నేతృత్వంలో ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని ఉద్దేశించి జర్జి మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా మీరుబైకు నడిపితే ఎన్నో సంఘటనలు చోటు చేసుకోవచ్చని చెప్పారు. మిమ్ములను నమ్ముకుని మీకుటుంబ సభ్యులు అదార పడి ఉంటారు. మీరు హెల్మెట్ లేకుండా పోయిన సమయంలో విది వక్రీకరిస్తే మీరు ఏమౌతారో మీకే తెలియదని చెప్పారు. అప్పుడు మీపై అదార పడి జీవిస్తున్న మీ కుటుంబ సభ్యులు పరిస్థితి ఏమౌతుందో ఒక్క సారి మదిలో నెమరు వేసుకుని మోటారుబైకు బయటకు తీయాలని చెప్పారు. అందుకే హెల్మెట్ మీకు, మీకుటుంబ సభ్యులకు రక్షణ కవచయని చెప్పారు. కావున ప్రతి ఒక్కరు హెల్మెట్ దరించి సురక్షితముగా కుటుంబ సభ్యులతోగడుపాలని జర్జి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన అద్యక్షులు దూదేకులు శ్రీనివాసులు లాయర్లు జియల్ నరసింహులు, తిరుపతయ్య,మురలీ, ఓబులేసు, శ్రీకాంత్, చంద్ర, రమేష్ మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుష్టివ్యాది నివారణపై ఆరోగ్య జాగ్రత్తలు పాటించండి



**ఆత్మకూరు జూలై18,ప్రభాతవార్త:** కుష్టువ్యాది నివారణపై తప్పని సరిగ్గా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని బైర్లూటి ప్రాథామిక వైద్యాధికారి గోపాల్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కుష్ట్యువాది నివారణపై ఆరోగ్య కార్యకర్త పద్మావతి ఆధ్వర్యంలో ఇంటింటి సర్వేను ప్రారంభించారు. శరీరంపై స్పర్శలేని మచ్చలు కలిగి ఉన్నవారు తప్పని సరిగ్గా వైద్యాధికారులను సంప్రదించాలని సూచించారు. వెంకటాపురం గ్రామంలో కుష్టువ్యాదిపై జరిగిన కార్యక్రమాలను ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం బైర్లూటి ప్రాథామిక వైద్యకేంద్రంలో డాక్టర్ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో బైర్లూటి, నాగులూటి, సంజీవనగర్ తాండ గ్రామంలో ఉన్న గిరిజన గర్భవతులకు ఉచిత వైద్యపరీక్షలను నిర్వహించారు. గర్భవతులందరికి రక్తపరీక్షలు మూత్ర పరీక్షలు, షుగర్, బిపి, రక్తశాతం తక్కువ ఉన్నటువంటి గర్భవతులకు అక్కడే ఐరన్‌సుక్రోజ్ ఎక్కించడం వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఆరోగ్య విద్యలో గర్భవతులు అందరు పౌష్ఠికాహారం తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించి వైద్యుల సూచన, సలహాల మేరకు తగిన మందులు వాడాలని తెలిపారు. క్షయవ్యాది, విసిజి టీకా యొక్క ప్రాముఖ్యతను గర్భవతులకు టిపి సూజర్‌వైజర్ మస్తాన్నయ్య ప్రత్యేకంగా వివరించారు. గర్భవతి మహిళలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరగాలని తెలిపారు. గర్భవతులకు సికిల్‌సెల్ అనీమియా గురించి వివరించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు వర్షాకాలంలో వేడి ఆహార పదార్థాలు తీసుకోని సీజనల్ వ్యాదులకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కుదూష్, స్టాప్‌నర్సు షఫిమునిషా, ల్యాబ్ టెక్నిషియన్ సామేశ్వరి, సిహెచ్ఓలు దీపికబాయి, యశోద, ఆరోగ్యకార్యకర్తలు బేబిజ్యోతి, శారద, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## ఈ-ములాఖత్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి ; సబ్‌జైల్ పర్యవేక్షణాధికారి నజీర్‌అహ్మాద్



**ఆదోనిలీగల్, జూలై18, ప్రభాతవార్త;** ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ-ములాఖత్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సబ్‌జైల్ పర్యవేక్షణాధికారి నజీర్‌అహ్మాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదోని స్పెషల్ సబ్ జైలులో ఖైదీలు వారి కుటుంబ సభ్యులతోనూ, న్యాయవాదులతో మాట్లాడేందుకు సరికొత్తగా ఈ-ములాఖత్ (ఇంటర్వ్యూ) విధానాన్ని జైళ్లశాఖ అమలు చేస్తుందన్నారు. ఈ-ములాఖత్ విధానం ద్వారా కుటుంబ సభ్యులు వీడియో విధానం వల్ల జైలులోని ఖైదీతో మాట్లాడవచ్చని పేర్కొన్నారు. ఈ విధానం వల్ల ముద్దాయి తాలూకా కుటుంబ సభ్యులకు దూర ప్రాంతాల నుంచి ప్రయాణం చేయాల్సిన అవసరం లేకుండా సౌకర్యవంతంగా, సురక్షితంగా వారి ఇంటి నుంచి వీడియో కాల్‌లో మాట్లాడవచ్చున్ననరు. దీని కోసం హెచ్‌టీటీపీఎస్;// ఈప్రిషన్ డాట్ ఎన్ఐసీ డాట్ ఇన్‌ని సందర్శించి వారి వివరాలు నమోదు చేసుకోవాలని, తేదీ, సమయం ఎంచుకోవాలని సూచించారు. జైలు అధికారులు అపాయింట్‌మెంట్‌ను నిర్ధారించిన సమయంలో స్పెసల్ సబ్‌జైలులోని ముద్దాయితో వారి కుటుంబ సభ్యులు వీడియో కాల్ మాట్లాడవచ్చున్నారు. దూర ప్రాంతాల వారికి, ఇతర రాష్ట్రాల మరియు జిల్లాల వారికి ఈ అవకాశం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.

## నేటి సాయంత్రంలోపు నీట్ ఫలితాలు ప్రకటించాలి - సుప్రీంకోర్టు అదేశం

**నంద్యాల విద్య, జూలై 18, ప్రభాతవార్త:** నేటి సాయంత్రంలోపు నీట్ ఫలితాలను కేంద్రాల వారిగా ప్రచురించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) గురువారం సుప్రీంకోర్టు అదేశించింది. తదుపరి విచారణ సోమవారం జరగనుందని తెలిపింది. అందులో పొందుపరిచిన అంశాల మేరకు పరీక్షా కేంద్రాలను వెల్లడించవద్దని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభ్యర్థించగా కేంద్రాల వారిగా ఫలితాలు మార్కుల సరళిని వెల్లడిస్తాయని కోర్టు పేర్కొంది. పరీక్షకు ముందే పేపరు అందుబాటులోకి వచ్చినందున పాట్నా హజరీబాగ్‌లలో పేపర్ లీక్ కావడం అంగీకరించిన వాస్తవమని సీజెఐ అన్నారు. సెంటర్ వారిగా మార్కుల నమూనా ఏమిటో చుద్దాం చివరికి పిటిషనర్లు విఫలమయితే మేం సంతృప్తి చెందుతాం అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. దేశంలో అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కౌన్సిలింగ్ జూలై 24 ప్రారంభం అవుతుందని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఉత్తర్వు మొత్తం పరీక్ష యొక్క పవిత్రతను ప్రభావితం చేసిందనే కాంక్రీట్ పునాదిపై ఉండాలని సుప్రీంకోర్టు పేర్కొన్నట్లు తెలిపింది. మే 5న జరిగిన పరీక్షలో ఆరోపించిన అవకతవకలపై రద్దు, పునఃపరీక్ష మరియు కోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని కోరుతూ పిటిషనర్లను బెంచి కోరింది. పేపర్ లీక్ క్రమబద్దంగా జరిగిందని మరియు మొత్తం పరీక్షను ప్రభావితం చేసి, రద్దు చేయమని హామి ఇచ్చింది.

## గ్రామ పంచాయతీలలో సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం



**ఆత్మకూరు జూలై18,ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీలలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ముందుంటామని ఆత్మకూరు మండల ఈఓఆర్‌డి జివి.మోహన్‌కుమార్ పేర్కొన్నారు. జాతీయ తెలుగు దిన పత్రిక వార్తలో ప్రచురించిన కథనాలకు అధికారులు స్పందించి గ్రామంలో మంచినీటి సమస్య, కుళాయి ట్యాపులు, పారిశుద్ద్య పనులు, రోడ్లపై నిలచిన వర్షపునీరు, డ్రైనేజి కాల్వలో పూడిక తీతలు గత ఆరు నెలల నుంచి డైరి కొట్టాలలో ప్రభుత్వ పాఠశాలలో చేతిపంపు బోరు మరమ్మత్తులకు నోచుకోలేదు. అనే కథనం వెలువడడంతో వెంటనే అధికారులు స్పందించి బోరు మరమ్మత్తులు చేయించి విద్యార్థుల దాహార్తికి కృషి చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఇబ్బందికరంగా లేకుండా సమస్యలు పరిష్కరించడంలో అధికార యంత్రాంగం ముందుకు వెళ్తాందని వివరించారు. ముఖ్యంగా వర్షాలతో సిజనల్ వ్యాదులు గ్రామీణ ప్రాంత ప్రజలకు సంభవించకుండా రోడ్లపై నిలచిన మరుగునీటిని తోలగించే విదంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు పంచాయతీ కార్యదర్శిలు సిద్దంగా ఉన్నారని వివరించారు. సిద్దపల్లి పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు సమస్యలు పరిష్కరించి ప్రజలకు అన్ని విదాలుగా మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా ముందుకు వెళ్తామని గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈఓఆర్‌డిఓ భరోసా కలి ్పంచారు. గ్రామీణ ప్రాంతాలలో ఏవైన సమస్యలుంటే నేరుగా ఈఓఆర్‌డి అధికారుల దృష్టికి తీసుకోని వస్తే ఆ సమస్యను తక్షణమే పరిష్కార మార్గం చూపిస్తామని సూచించారు. వార్త తెలుగు జాతీయ దినపత్రికలో వచ్చిన వరస కథనాలపై గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలపై ప్రత్యేకించి వ్రాయడంతో నేడు ప్రజా సమస్యలను పరిష్కరించే విదంగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని ఆత్మకూరు మండల ఈఓఆర్‌డి జివి.మోహన్‌కుమార్ ప్రభాతవార్తతో పలు అభివృద్ధి పనుల గురించి ప్రత్యేకించి తెలియజేశారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు



**కర్నూలు మున్సిపల్, జూలై 18, ప్రభాతవార్త:** రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ నగరంలో చేపట్టిన విస్తృత పర్యటనలో భాగంగా దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర పాలక కమిషనర్ భార్గవ్‌తేజ సంబంధిత అధికారులకు అదేశించారు. బాబు జగ్జీవన్‌రాం నగర్ నందు, మరుగుదొడ్లు, రోడ్లు, డ్రైనేజీ కాల్వల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. అలాగే జలవనరులశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ఆనంద్ థియేటర్ ఎదుట డంపు తొలగించి గ్రీనరీ ఏరా ్పటుకు, కెసి కెనాల్ వద్ద అవసరమైన చోట రక్షణ వలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. గడియారం ఆసుపత్రిలో అవసరమైన చోట మరమ్మత్తులు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు, సిబ్బంది నియామక ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఆరోగ్యవిభాగ అధికారులకు కమిషనరు అదేశించారు. కార్యక్రమంలో ఆరోగ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, ఎంఈ షాకిర్, డిసిపి సంధ్యారాణి, శానిటేషన్ సూపర్‌వైజర్ నాగరాజు, ఏసీపీ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చుమర్రి ఎస్ఐ బాధ్యతలు చేపట్టిన ఎస్.గంగయ్య



**పగిడ్యాల, జూలై 18, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి ఎస్ఐ ఎస్.గంగయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి పరిధిలోని కొత్త ఎల్లాల గ్రామానికి చెందిన వాసంతి (9) పాతముచ్చుమర్రి గ్రామానికి చెందిన ముగ్గురు మైనర్ బాలులు లైంగికంగా దాడీ చేసి హత్యచేసిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. 10రోజులుగా గాలించినా అచూకి తెల్చలేకపోయారు. అమ్మాయి తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా సకాలంలో స్పందించలేకపోవడంతోపాటు నిర్లక్ష్యంగా వ్యవహరించారనీ డిఐజి విజయరావు నందికొట్కూరు రూరల్ సిఐ విజయభాస్కర్, ముచ్చుమర్రి ఎస్ఐ ఆర్. జయశేఖర్‌ను బుధవారం సస్పెండ్ చేశారు. దీంతో శ్రీశైలం టూటౌవన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్.గంగయ్యను ముచ్చుమర్రి ఎస్ఐగా నియమించారు. బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఎస్ఐ గంగయ్య మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా చట్టం ఉల్లంగించి చట్టం తమ చేతుల్లోకి తీసుకుంటే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామనీ ఎస్ఐ ఎస్. గంగయ్య తెలిపారు.

## ఐదేళ్ల వైకాపా పాలనలో.. భూదందాలు,సహజవనరుల దోపిడీ..!



**ఆలూరు,జూలై 18,ప్రభాతవార్త :** గత ఐదేళ్ల వైకాపా పాలనలో..రాష్ట్రంలో భూదందాలు,సహజవనరుల దోపిడీ,అక్రమాలు..పెద్దఎత్తున జరిగాయని ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వీరభద్రగౌడ్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన భయంకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీఓ 512ను సిఎం చంద్రబాబు రద్దు చేయడం జరిగిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో వైకాపా నాయకులు పెద్దఎత్తున భూ దోపిడీకి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటు వ్యక్తిని ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్‌గా నియమించి పేదప్రజల భూములను కొట్టేయాలని పన్నాగం పన్నారన్నారు. ఇంతటి ప్రమాదకరమైన చట్టాన్ని దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాలు సైతం అమలు చేయలేదన్నారు. నల్ల చట్టంలోని లొసుగులను గ్రహించిన మాజీ సిఎం జగన్‌రెడ్డి ప్రభుత్వం జీఓ 512ను జారీ చేసి అక్రమాలను సక్రమంగా మార్చి ఆయుధంగా నల్లచట్టాన్ని వాడుకున్నారన్నారు. సొంత వారి కోసం రికార్డులు సృష్టించే ఎత్తుగడను జగన్‌రెడ్డి పన్నారన్నారు. ఇళ్ల పట్టాల్లో వైకాపా నాయకులు ప్రజాధనాన్ని కొల్లగొట్టారని వీరి దగ్గర నుంచి ప్రతి రూపాయి వసూలు చేసి ప్రజా ఖజానాకు జమ కడతామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అవినీతి ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయన్నారు. సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టిందని,పించన్ల పెంపు చేసిందన్నారు. వచ్చే నెల నుండి మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రామ్‌నాథ్ యాదవ్,సురేంద్ర,కొమ్ము రామాంజనేయులు,సాలేసాహెబ్,బసవరాజు,ముద్దరంగయ్య,గుండన్న,మసాల జగన్, హనుమప్ప,రామాంజనేయులు తదితరులున్నారు.

## ప్రైవేట్ డిగ్రీ కళాశాలల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**ఆళ్లగడ్డ, జూలై 18, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలోని రాయలసీమ యూనివర్శిటి పరిధిలోని అన్ ఎయిడెడ్ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు తమ కళాశాలల సమస్యలు సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో రాయలసీమ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షులు బి వేణుగోపాల ఆచారి, నంద్యాల జిల్లా ప్రైవేట్ కళాశాలల యాజమాన్య సభ్యులు అనంత రామసుబ్బారెడ్డి, రమేష్, శివరామిరెడ్డి, శ్రీముని శంకర్, రవి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తొలిరోజు ఒక నామినేషన్ దాఖలు

**కర్నూలు మున్సిపల్, జూలై 18, ప్రభాతవార్త:** నగరపాలక స్థాయి సంఘం కమిటీ సభ్యుల ఎన్నికకు తొలిరోజు ఒక నామినేషన్ దాఖలైంది. గురువారం నగర పాలక అధికారులకు 40 వార్డు కార్పొరేటర్ ఎం విక్రంసింహారెడ్డి నామినేషన్ పత్రాలు సమర్పించారు.

## యూడైస్ ప్లస్ నిబంధనలు పాటించండి



**నంద్యాల విద్య, జూలై 18, ప్రభాతవార్త:** పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి చేరే విద్యార్థులకు యూడైస్ ప్లస్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రతి మండలంలో వర్క్‌షాపులను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదేశించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కొండా సుధాకర్‌రెడ్డి గురువారం తెలిపారు. ఇందులో భాగంగా మండలంలో గుడ్‌షెఫర్డ్ స్కూల్ నందు నిర్వహిస్తున్న యూడైస్ ప్లస్ వర్క్‌షాపును జిల్లా విద్యాశాఖాధికారి నంద్యాల వారు తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖాధికారులకు శుక్రవారం కూడ యూడైస్ ప్లస్ వర్క్‌షాపు నిర్వహిస్తు నేటి సాయంత్రంలోపల స్టూడెంట్స్ అప్డేషన్ పూర్తి చేయాల్సిందిగా అదేశించడం జరిగింది. ఈవర్క్‌షాపులో ఏవరైనా అశ్రద్ద వహించినచో వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనబడునని జిల్లా కలెక్టరు ప్రత్యేకంగా అదేశించినట్లు తెలిపారు. పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి యూడైస్ ప్లస్‌లో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో శివరాం, ప్రసాద్, సమగ్ర శిక్ష సిబ్బంది పాల్గొన్నారు.

## పలు రైళ్లు పునరుద్దరణ

**నంద్యాల విద్య, జూలై 18, ప్రభాతవార్త:** గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో గతంలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ళను రద్దుచేశారు. వాటిలో కొన్ని రైళ్ళను తిరిగి పునరుద్దరిస్తున్నట్లు డిఆర్ఎం రామకృష్ణ అదేశించినట్లు స్టేషన్ మేనేజరు వెంకటాద్రి దొరస్వామి తెలిపారు. ఈనెల 21వ తేది నుంచి రైలు నం.17282 నర్సాపూర్ గుంటూరు ఎక్స్‌ప్రెస్, రైలు నం.17227 గుంటూరు - డోన్ ఎక్స్ ప్రెస్‌ను పునరుద్దరిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జూలై 22వ తేది నుంచి రైలు నం.17228 డోన్-గుంటూరు ఎక్స్‌ప్రెస్, రైలు నం.17281 గుంటూరు-నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌ను పునరుద్దరిస్తున్నట్లు తెలిపారు. రైల్వే ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

# వాసంతి కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటాం : డాక్టర్ సుధీర్



**పగిడ్యాల, జూలై 18, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి పరిధిలోని కొత్త ఎల్లాల గ్రామానికి చెందిన వాసంతి (9) ఈనెల 7వతేదీన ఆడుకోవడానికి పాత ముచ్చుమర్రి పార్కుకు వెళ్లింది, పాత ముచ్చుమర్రికి చెందిన ముగ్గురు మైనర్ బాలురు వాసంతిని లైంగికంగా దాడీ చేసి హత్యచేసి శవం ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకంకాలువలో వేసిన సంఘటన రాష్ట్రం లో సంచలనం సృష్టించింది. 12 రోజులలైనా కృష్ణానదీతీ రప్రాంతం చుట్టుపక్కన ప్రదేశాలలో ముమ్మరంగా ఎపీ ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు గాలించిన ఫలితం దక్కకపోవడంతో గాలింపు చర్యలు ఇంకా కొనసాగిస్తున్నారు. గురువారం నందికొ ట్కూరు వైఎస్ఆర్‌సిపి సమన్వయ కర్త డాక్టర్ దారా సుధీర్ వాసంతి కుటుంబాన్ని పరామర్శించారు. వారిని ఓదార్చి ధైర్యంగా వుండండి ఆర్థికపరమైన ఏఅసవసరమొచ్చినా తనకు ఫోన్ చేయాలన్నారు. రాష్ట్ర వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి తాను మీకు ఎల్లవేలలా అండగా వుంటామన్నారు .12రోజులు కావస్తున్నా వాసంతి శవం లభ్యం కాకపోవడం విచారకరమన్నారు. ఈనెల 7వతేది వాసంతిని ముగ్గురు మైనర్ బాలికను అత్యాచారం చేసి హత్యచేసి బాలిక మృతదేహాన్ని ఆచూకీ లేకుండా మాయంచేశారనీ అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారన్నారు. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి స్వగ్రామమైన ముచ్చుమర్రికి వచ్చి శోకసంద్రంలో ఉన్న వాసంతి కుటుంబసభ్యులను పరామర్శించేందుకు కర్నూలు నుండి బయలు దేరగా మార్గమధ్యలో పోలీసులు అడ్డుకోవడం విచారకరమన్నారు. కన్న కూతురు కనబడకపోవడంతో కడుపుకోతతో తల్లడిల్లిపోతున్న బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వీలులేకుండా పోలీసులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని అడ్డుకోవడం శోచనీయమన్నారు. పోలీస్ యంత్రాంగం అత్యాధునిక పద్దతిలో గాలించి వాసంతి శవం వారి తల్లిద oడ్రుకు అప్పగించలసిన బాధ్యత పోలీసులపై ఎంతైనావుం దన్నారు. త్వరిత గతిన వాసంతి శవాన్ని జిల్లా ఎస్పీ ఆదిరాజ సింగ్ రాణా అందజేందుకు తగిన చర్యలు తీసుకోవాలనీ పత్రికాముఖంగా కోరుతున్నానన్నారు. ఈలాంటి సంఘటనలు పునావృతం కాకుండా కఠిన చర్యలుతీసుకోవలసిన అవసరంఎంతైనావుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది కానీ ఇంత వరకు ఇక్క రూపాయి కూడా వారికి అందలేదన్నారు. బాధిత కుటుంబానికి రూ. 25లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించాలనీ డిమాండ్ చేశారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి హాయాంలో ఆర్థికసహాయంప్రకటించి తాడేపల్లికి వెళ్లెలోపు బాధిత కుటుంబానికి అందడం జరిగేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడును గతంలో చూశామనీ ఆర్థిక సహాయం ప్రకటన ఇచ్చినా బాధితులకు చిల్లిగవ్వకూడా అందజేసిన దాఖలాలులేవన్నారు. వాసంతి కుటుంబానికి డాక్టర్ దారా సుధీర్ ఆర్థిక సహాయం అందించారు. 3వతరగతి చదువుకున్న మహేష్‌ను 10వతరగతి వరకు నందికొట్కూరు సెంటిమేరీస్ పాఠశాలలో చదివిస్తాననీ హామీ ఇచ్చారు. చిన్నపిల్లలకు సెల్‌ఫోన్లు ఇవ్వరాదనీ, వాటి దుష్పఫలితాలు తీవ్రంగా వుంటాయనీ వారు ఏవిధంగా వ్యవహరిస్తారో అర్థం కాదనీ ఈ విషయాన్ని పిల్లల తల్లిదండ్రులు గమనించాలనీ నందికొట్కూరువైఎస్ఆర్‌సిపి ఇన్‌చార్జ్ డాక్టర్ దారా సుధీర్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, జూపాడుబంగ్లా జెడ్పీటిసి పోచా జగదీశ్వర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి నందికొట్కూరు టౌవున్ అధ్యక్షుడు మన్సూర్‌భాష, లింగాపురం సర్పంచ్ నాగార్జునరెడ్డి, కొత్త ముచ్చుమర్రి మాజీ సర్పంచ్ మద్దిలేటి, వైఎస్ఆర్‌సిపి నాయకులు నాగేశనారెడ్డి, చాకలిరాజు, రాంబాబు, తాపిక్, తదితరులు పాల్గొన్నారు.

## సుంకేశ్వరిలో ఆర్ఓప్లాంట్ ఏర్పాటు చేయిస్తాం

### :-తాగునీటి సమస్య పరిష్కరిస్తా:-సుంకేశ్వరిలో పర్యటించిన ఎంఎల్ఏ



**సుంకేశ్వరి(మంత్రాలయం), జూలై 18,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో ఆర్ఓప్లాంట్ ఏర్పాటుచేసి తాగునీటి సమస్య పరిష్కరిస్తామని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. గురువారం ఎంఎల్ఏ,వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డితో కలిసి సుంకేశ్వరి గ్రామంలో పర్యటించారు. తాగునీటి బోరును పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ గ్రామంలో అతిసార వ్యాధితో గ్రామానికి చెందిన ఓ బాలిక మృతిచెందగా కొంతమందిని ఆదోని,ఎమ్మిగనూరు,కర్నూలు ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. అతిసారతో గ్రామానికి చెందిన జ్యోతిఅనే బాలిక మృతిచెందడం బాధాకరమన్నారు. అంతకుముందు గ్రామ సచివాలయంలో వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అతిసార వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారుల వద్దఉన్న పలు నివేదికలను పరిశీలించారు. పాఠశాలను సందర్శించి విధ్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. విద్యార్థులు అనారోగ్యాలకు గురికాకుండా సూచనలు చేయాలని ఉపాధ్యాయులను కోరారు. వరా ్షకాలం ఉన్నందున గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలియజేశారు. గ్రామంలో అతిసార వ్యాధి ప్రబలకుండా జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య,సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ,తహశిల్దార్ శ్రీధర్‌మూర్తి,ఎంపిడిఓ మునెప్ప,ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి,వేదస్వరూప,వైద్యాధికారులు,గ్రామ సర్పంచ్ ముక్కరన్న సకాలంలో స్పందించి ప్రజలకు సేవలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రఘునాథ్‌రెడ్డి,వైసిపి నాయకులు ఆంజనేయులు,కురువ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీనామా చేయడానికి మేము సిద్ధం....



**ఆదోనిటౌన్, జూలై18, ప్రభాతవార్త;** రాజీనామా చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని, మాతో పోటీ చేయడానికి నీవు సిద్ధమా అని ఎర్రిస్వామికి బీజేపీ నాయకుడు వెల్లాల మధుసూదనశర్మ సవాల్ విసిరారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో టీడీపీలో గెలిచిన కౌన్సిలర్లను మీ నాయకుడు వైసీపీలో చేర్చుకున్నప్పుడు గెలిచిన పార్టీకి రాజీనామా చేయించి చేర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి నీవెందుకు చెప్పలేదు ఎర్రిస్వామి అని మధుసూదనశర్మ ప్రశ్నించారు. నిన్నటి రోజున ఎర్రిస్వామి ఎక్కడో సోషల్ మీడియాలో మాట్లాడుతూ ఒక పార్టీతో గెలిచి ఇంకో పార్టీలోకి పోయేటప్పుడు మంధస్వామి భార్యను రాజీనామా చేసి వెళ్లి గెలవాలని చేతనైతే అని మాట్లాడడం విన్నానని, అందుకే ఎర్రిస్వామికి బహిరంగంగా ఛాలెంజ్ విసురుతున్నానని చెప్పారు. నేను అమరావతి నగర్ కౌన్సిలర్ సీటు కోసం సాయిప్రసాద్‌రెడ్డి కాళ్లు పట్టుకుని బతిమలాడుకుంటే సీటు ఇచ్చాడని, నీవు చెప్పినదే నిజమైతే ఆదోని ప్రజలందరికీ ఇష్టదైవం మహాయోగి దేవస్థానంలో గానీ రణమండల ఆంజనేయస్వామి దేవస్థానంలో గానీ ప్రమాణం చేయడానికి నీవు సిద్ధమా అని ఎర్రిస్వామికి మధుసూదనశర్మ సవాల్ విసిరారు. అమరావతినగర్ కాలనీలో నీవు చేసే అరాచకాలకు అడ్డొస్తారనే కారణంతో గెలిచిన కౌన్సిలర్లను అడ్డులేకుండా చేసుకోవడం కోసం వారిమీద మీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి లేనిపోని అబద్ధాలు చెప్పి పార్టీ నుంచి బయటకు పోయేలా చేసేది నీవు కాదా అంటూ మధుసూదనశర్మ ప్రశ్నించారు. అందుకే చెబుతున్నాను కౌన్సిలర్ ఎన్నికలు పూర్తి అయ్యి నా భార్య లలితమ్మ కౌన్సిలర్‌గా గెలిచిన వెంటనే మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి దగ్గర పంచాయతీ పెట్టి రూ.3.50 లక్షలు డబ్బులు తీసుకోవడం వాస్తవం కాదా అంటూ మధుసూదనశర్మ ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి కాళ్లు పట్టుకుని టికెట్ తెచ్చుకున్నట్లు, మా కంటే ముందు గెలిచిన కౌన్సిలర్లు పార్టీకి దూరం కావడానికి కారణం నీవు కాదని, మా దగ్గర డబ్బులు తీసుకోలేదని నీవు ప్రమాణణ చేసిన వెంటనే మా ఎమ్మెల్యే పార్థసారథి అనుమతి తీసుకుని నా భార్య లలితమ్మ కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తుందన్నారు. మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మహిళా కోటాలో మీ భార్య చేత పోటీ చేయించడానికి నీవు సిద్ధంగా ఉండాలని మధుసూదనశర్మ సవాల్ విసిరారు.

## జిల్లా ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**నందికొట్కూరుటౌన్, జూలై 18, ప్రభాతవార్త : :** నంద్యాల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అదిరాజ్ సింగ్ రాణాను గురువారం నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మర్యాదపూర్వకంగా కలిశారు. నందికొట్కూరు నియోజకవర్గంలో ఏ గ్రామంలో ఏ పరిస్థితులు ఉన్నవి, పోలీసు శాఖ దృష్టి సారించాల్సిన అంశాలపై ఎస్పీ రాణా ఎమ్మెల్యే జయసూర్యతో చర్చించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ రాజకుమారిని కూడా కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పలుచాని మహేశ్వరరెడ్డి, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**గూడూరు,జులై 18, ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహాన్ని గురువారం కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలో చదువులు సాగిస్తున్న బాలికలతో మాట్లాడారు. ప్రభుత్వ పరంగా అందే సౌకర్యాలు గురించి, ప్రభుత్వం అందించే పౌష్టికాహారాలు ఎలా అందిస్తున్నారన్న విషయాలను ఎమ్మెల్యే బాలికలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో అదనపు గదుల సమస్యలు ఉన్నాయని తెలుసుకున్న ఎమ్మెల్యే ఈ సమస్యపై తాను వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఇక్కడ పనిచేసే వార్డెన్ విధులను సక్రమంగా నిర్వహించాలని, నిరంతరం బాలికలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## రాంజల చెరువును కాపాడుకుందాం..!

### - ఎమ్మెల్యే పార్థసారథి



**ఆదోని,జూలై 18,ప్రభాతవార్త :** రాంజల చెరువును ఆదోని ప్రజలంతా కలిసి కాపాడుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పిలుపునిచ్చారు. గురువారం రాంజల చెరువును అధికారులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంకో నాలుగు రోజుల్లో విషపు నీరంతా బయటికి వెళ్లిపోతాయని తదనంతరం ఇక్కడున్నటువంటి వ్యర్థ పదార్థాలు,ప్లాస్టిక్ పదార్థాలు,పిచ్చిమొక్కలు తీసేసి ఎల్ఎల్‌సి కెనాల్‌లో టిబి డ్యాం ద్వారా వచ్చిన నీటిని మరియు వర్షం ద్వారా వచ్చినటువంటి నీటిని మన రాంజలలో నిల్వ చేయడం జరుగుతుందన్నారు. వాటిని కూడా ఫిల్టర్ చేసి ప్రజలకు పరిశుద్ధమైనటువంటి నీటిని అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా రాంజలలో చెత్తాచెదారం ఉండిపోయిందని దానిని బయట తీయడానికి అధికారుల కృషి చాలా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఏదేమైనప్పటికీ ఎట్టి పరిస్థితుల్లో మరికొన్నిరోజుల్లో రాంజల నుండి ఆదోనికి మంచినీటిని వదిలే సదుపాయం కలుగుతుందని అన్నారు. ఇక నుండి పూజల పేరుతో వేసే చెత్తను వెనుక సైడ్ ఉన్న మసీదు నుండి వేసే చెత్తను రాంజలలో వేయకూడదని ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే ఆ చెత్తాచెదారం వేయడం కారణంగా మంచినీరంతా కలుషితంగా మారుతాయన్నారు. కావున వాటిని మనమే తాగాల్సి వస్తుందని ఇదంతా బాగుండదని అందరు కూడా ఇక నుండి రాంజలలో ఎటువంటి చెత్తాచెదారం వేయకుండ ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈ చలపతి తదితరులు పాల్గొన్నారు.

## పేద మధ్య తరగతి సబ్సిడీతో నిత్యావసర సరుకుల పంపిణీ



**బనగానపల్లెరూరల్, జూలై 18, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక గ్రంథాలయ ఆవరణంలో గల గ్రామ పంచాయతీకి సంబంధించిన రూమ్ నంబర్ 1 నందు హోల్‌సేల్ వ్యాపారస్థులు, రైస్‌మిల్లుల ఓనర్ల సహాయంతో సబ్సిడీ ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులను అందించేందుకు ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కౌంటర్‌ను రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి గురువారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తానే స్వయంగా నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి, డోన్ ఆర్డీవో వెంకటరెడ్డి, ఇతర అధికారులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, రాయలసీమ సలాం, లాయర్ నాగేంద్రారెడ్డి, యనకండ్ల ఖాదర్, ఎర్రబోలు పవన్ కుమార్‌రెడ్డి, వంకదారి ప్రసాద్, రైస్‌మిల్ యజమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దేశపూర్వకంగానే వైసిపి శ్రేణులపై దాడులు



**మంత్రాలయం,జూలై 18,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉద్దేశపూర్వకంగానే వైసిపిశ్రేణులపై టిడిపి నాయకులు దాడులు చేస్తున్నారని,ఎంపికే రక్షణ కరువైతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని రాంపురం గ్రామంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీఎంపి రెడ్డప్పపై దాడి విషయం తెలుసుకొని పరామర్శకు వెళ్ళిన ఎంపి మిథున్‌రెడ్డిపై టిడిపి నాయకులు దాడులు చేయడం చాలా దారుణమన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. 14 సం.లు సిఎంగా ఉన్న చంద్రబాబు వైసిపి నాయకులపై దాడులు చేసిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఈ దాడులు ఇలాగే కొనసాగితే తరువాత ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ముచ్చుగిరిలో మైనర్ బాలికను అత్యాచారం చేసి హత్యచేస్తే నిందితులను నేటివరకు పట్టుకోలేదన్నారు. రాష్ట్రంలో హత్యలు,అత్యాచారాలు,దాడులు జరుగుతున్నాయి కావున సిఎం చంద్రబాబు జోక్యం చేసుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.